జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 353 | హైదరాబాద్, మార్చి 15 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## టీఎస్‌పీఎస్‌సి కార్యాలయం వద్ద ...

# ఉద్రిక్తత..

## విద్యార్థి సంఘాల నేతలు అరెస్ట్



హైదరాబాద్ : టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ .... యువజన, విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. పేపర్ లీకేజీ వ్యవసహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం లోపలికి విద్యార్థి సంఘాల నాయకులు చొచ్చుకెళ్లడంతో.. పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

**ఉద్యోగులు ఇద్దరిపై వేటు**

అసిస్టెంట్ ఇంజనీర్ పేపర్ల లీక్ వ్యవహారంలో ఇద్దరు ఉద్యోగులపై టీఎస్‌పీఎస్సీ వేటు వేసింది. అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్‌ను సస్పెండ్ చేయడంతోపాటు శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. ఔట్‌సోర్సింగ్ విధానంలో కంప్యూటర్ నెట్‌వర్క్ ఎక్స్‌పర్ట్‌గా పనిచేస్తున్న రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించింది.

**ప్రధాన నిందితుడు ప్రవీణ్ విచారణలో విస్తుపోయే విషయాలు....**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం రోజుకో మలుపు తీసుకుంటోంది. ఈ కేసులో ఇప్పటి వరకు పోలీసులు తొమ్మిదిమందిని అరెస్టు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరికొందరు పరారీలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఇందుకోసం టాస్క్‌ఫోర్స్ పోలీసులను రంగంలోకి దించారు. తాజాగా ప్రధాన నిందితుడు ప్రవీణ్ విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి.

## పేపర్ లీకేజీ కేసు సిట్‌కు బదిలీ

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిట్‌కు బదిలీ చేసింది. ఈ కేసును సిట్‌కు బదిలీ చేస్తూ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు సీపీ ఏఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగనుంది. ఇప్పటి వరకు ఈ కేసును బేగంబజార్ పోలీసులుదర్యాప్తు చేశారు. అసిస్టెంట్ ఇంజినీర్ ప్రశ్నాపత్రం లీకేజీకి సంబంధించి నిందితులపై 409, 420, 120(బీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అసిస్టెంట్ ఇంజినీర్ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో 9 మంది నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది నాంపల్లి కోర్టు. ఏ3 రేణుకను చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించారు. మిగతా 8 మందిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ నెల 5వ తేదీన జరిగిన అసిస్టెంట్ ఇంజినీర్ రాతపరీక్ష ప్రశ్నాపత్రం లీకైందని సమాచారం అందడంతో.. టీఎస్‌పీఎస్సీ అధికారులు అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఈ నెల 12న జరగాల్సిన టీపీబీవో, 15, 16 తేదీల్లో జరగాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల రాతపరీక్షలను రద్దు చేసింది టీఎస్‌పీఎస్సీ. ఏఈ పేపర్ లీక్ కేసులో టీఎస్‌పీఎస్సీలో సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ రాజశేఖర్‌రెడ్డిని ఉద్యోగంలో నుంచి తొలగించారు. అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్‌ను సస్పెండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయురాలు రేణుక, ఆమె భర్త డీఆర్‌డీఏలో టెక్నికల్ అసిస్టెంట్ ఢాక్య, కానిస్టేబుల్ శ్రీనివాస్‌తో పాటు మరో నలుగురిని రిమాండ్‌కు తరలించారు.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు..

**నమ్మినవాళ్లే గొంతు కోశారంటూ ఆవేదన..**



అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షపై బుధవారం నిర్ణయం తీసుకోనున్నట్లు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జానర్ధన్‌రెడ్డి తెలిపారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంపై ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురదృష్టకరమైన వాతావరణంలో మీడియా సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను అరికట్టేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది వన్ టైమ్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ విధానాన్ని యూపీఎస్సీ కూడా ప్రశంసించిందన్నారు. యూపీఎస్సీకి 2వేల మంది ఉద్యోగులు ఉంటారని తెలిపారు. ఏపీపీఎస్సీ ఉన్నప్పుడు సగటున ఏటా 4వేల ఉద్యోగాలు భర్తీ చేసేవారని చెప్పారు. తెలంగాణ వచ్చాక దాదాపు 35వేల ఉద్యోగాల భర్తీ అవుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రస్తుతం 25వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. (మిగతా 2లో..)



## ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్

పాకిస్థాన్ : పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ను పోలీస్నులు అరెస్ట్ చేశారు. తోషాఖానా కేసులో ఇస్లామాబాద్ పోలీసులు ఆయనను (మిగతా 2లో..)

## అది కాంగ్రెస్‌కు పాడెకట్టే యాత్ర..

**రాజకీయ వ్యభిచారి రేవంత్‌ను తరిమికొడుతారు : ఎమ్మెల్యే గాదరి కిషోర్**



హైదరాబాద్ : తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేస్తున్నది పాదయాత్ర కాదని.. కాంగ్రెస్‌కు పాడే కట్టే యాత్ర అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. సీఎం కేసీఆర్ పై కానీ బీఆర్ఎస్‌పై కానీ తప్పుడు, నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలు రేవంత్ రెడ్డిని బట్టలూడదీసి కొట్టే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. మంగళవారం ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు, నిజామాబాద్ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌లతో కలిసి ఎమ్మెల్యే గాదరి కిషోర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి వృత్తి బ్లాక్ మెయిలర్ అని, ఆయన రాజకీయ వ్యభిచారి, బ్రోకర్ అంటూ విమర్శించారు. సచివాలయం, అమర వీరుల స్మారక కేంద్రం, బీఆర్ అంబేడర్ విగ్రహ నిర్మాణంలో అవినీతి అంటూ ఆధారాలు లేకుండా మాట్లాడారని, తప్పుడు ఆరోపణలు, నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలు, సమాజం సహించదని, చెప్పులతో బుద్ధి చెపుతుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని బ్లాక్ మెయిలింగ్‌కు వాడుకునే రేవంత్, ఇప్పుడు కూడా వీటిపై సమాచారం తీసుకోవచ్చు అంటూ ఆయన హితవు పలికారు. తెలంగాణ అమరవీరుల గురించి మాట్లాడే హక్కు రేవంత్‌కు ఎక్కడిదంటూ ప్రశ్నించారు. తెలంగాణ అమరవీరులకు కారణం రేవంతే అని, ఆనాడు ఉద్యమంలో పాల్గొనకుండా రెండు కళ్ల చంద్రబాబు సంకలో జొర్రిన వ్యక్తి రేవంత్ అని కిషోర్ గుర్తు చేశారు. (మిగతా 2లో..)

## విద్య, వైద్యం, విద్యుత్ ఉచితం : కేజ్రీవాల్



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజానీకానికి ఆప్ హామీల వర్షం కురిపించింది. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్య, వైద్యంతోపాటు, ఉచిత విద్యుత్‌ని అందించనున్నట్లు ఆప్ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ హామీనిచ్చారు. మంగళవారం బీహెచ్ఈఎల్‌లోని దసరా మైదాన్‌లో జరిగిన జన సభలో ఈ మేరకు ఆయన ఆ రాష్ట్ర ప్రజానీకానికి హామీలనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ.. ' ఆప్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. రాష్ట్రంలో అవినీతిని అంతం చేస్తుందని, ఉద్యోగుల సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేస్తుందని' ఆయన అన్నారు. ఆప్‌కి అవకాశమిస్తే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల మాదిరిగానే మధ్యప్రదేశ్‌లో కూడా ఉచిత్ విద్యుత్‌ను అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అమెరికా కార్పొరేట్లను వదలని మాంద్యం భయాలు..

### రెండు నెలల్లో 1.80 లక్షల మందికి పింక్ స్లిప్‌లు!

అమెరికాలోని కార్పొరేట్ కంపెనీలకు ముంచుకొస్తున్న ఆర్థిక మాంద్యం భయాలు ఇంకా వదల్లేదు. ఫలితంగా అమెరికాలోని వివిధ రంగాల కంపెనీలు పొదుపు మంత్రం పాటిస్తున్నాయి. అందుకోసం భారీగా ఉద్యోగుల ఉద్వాసనకు పాల్పడుతున్నాయి. గత రెండు నెలల్లోనే 1.80 లక్షల మంది ఉద్యోగులను ఇండ్లకు సాగనంపాయి అమెరికన్ కంపెనీలు. వాటిలో జనవరిలో 1,02,943 మంది ఉద్యోగాలు కోల్పోతే, గత నెలలో 77,770 మందికి కంపెనీలు పింక్ స్లిప్‌లు అందజేశాయి. ఫిబ్రవరి ఉద్వాసనల్లో 21,387 మందిని టెక్నాలజీ కంపెనీలు సాగనంపాయి. గత నెల మొత్తం ఉద్యోగుల లే-ఆఫ్స్‌లో టెక్ రంగంలో 28 శాతం మంది ఉంటారని అమెరికా ఔట్‌ప్లేస్‌మెంట్ సర్వీసెస్ సంస్థ చాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ తేల్చింది. గతేడాది ఇదే కాలంలో టెక్ వరల్డ్ 63,216 మందిని తొలగించేసింది. అమెరికాలోని పలు కంపెనీలు ఆర్థిక మాంద్యంతో తలెత్తే విపత్కర పరిస్థితులను కొన్ని నెలల పాటు ఎదుర్కొనేందుకు మానసికంగా సిద్ధం అవుతున్నాయని చాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ఆండ్రూ చాలెంజర్ చెప్పారు. ఇతర రంగాల్లో ఖర్చులు తగ్గించుకోవడంతోపాటు పరిస్థితులు విషమిస్తే చివరి దశలో ఉద్యోగుల తొలగింపు ఆప్షన్ అమలు చేస్తున్నాయన్నారు. హెల్త్‌కేర్ ఉత్పత్తుల రంగంలో గత నెలలో 9749 మంది ఉద్యోగాలు



కోల్పోయాయి. గత నెలలో ఉద్యోగాలు కోల్పోయిన వారిలో హెల్త్‌కేర్ రంగ నిపుణులు రెండో స్థానంలో ఉంటారు. ఏడాది కాలంలో 16,482 మంది హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ కొలువులు కోల్పోయారు. గతేడాదితో పోలిస్తే 85 శాతం మంది ఉద్యోగులు అధికంగా నిరుద్యోగులుగా మారిపోయారు. ఇక రిటైల్, ఫైనాన్సియల్, ఫిన్‌టెక్ కంపెనీలు సైతం ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు వెనుకాడడం లేదు. (మిగతా 2లో..)

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
E-mail : ambedkarrajaneethimovement@gmail.com website : www.puleambedkarrajyadhikarasamithi.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సరాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా http://www.puleambedkarrajyadhikarasamithi.com/ వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
Contact No : 7660027683

## మధిరలో క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రోగ్రాం

**సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. డి. ఏకె. వెంకటేశ్వరరావు**




మధిర మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు స్థానిక రైతు వేదిక లో ఐ టి సి ఎం.ఎస్ . కె వారి సహకారంతో ఏ ఆర్ హెచ్ ఈ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ వారు కలిసి రైతులు ఎ ఆర్ఎస్ శాస్త్రవేత్తలు మరియు మండల వ్యవసాయ అధికారులతో కలిసి మంగళవారం నాడు మధిర రైతు వేదికలో క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ ఆర్ ఎస్ హెచ్ ఓ డి రుక్మిణి దేవి మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఏ విధంగా పంట మార్పిడి వ్యవసాయం చేయాలి విత్తన శుద్ధి ఎలా చేయాలి ఎరువుల వాడకం తదితర విషయాల గురించి క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ కే వెంకటేశ్వరరావు మండల వ్యవసాయ అధికారి డిఎన్ కె శ్రీనివాసరావు ఏఈవోలు ఐ టి సి, ఎం ఎస్ కే సిబ్బంది ఏ ఆర్ హెచ్ ఈ డి ఎస్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అది కాంగ్రెస్‌కు పాడెకట్టే యాత్ర..

(మొదటి పేజీ తరువాయి)

పెయింటర్‌గా జీవితం ప్రారంభించిన రేవంత్‌కు ఇన్ని ఆస్తులు ఎక్కడివంటూ నిలదీశారు. మంత్రి ప్రశాంత్ రెడ్డిని అవినీతిపరుడని విమర్శిస్తావా, ప్రశాంత్ రెడ్డి గురించి వాళ్ళ నాన్న సురేందర్ రెడ్డి గురించి నిజామాబాద్ జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. స్టీల్ బలమైనది వాడటం, పునాది తవ్వే సమయంలో నీళ్లు రావడం, తదితర సాంకేతిక పరమైన సాంకేతిక కారణాలతో అంచనా వ్యయం పెరిగిందన్నారు. అంత మాత్రానా అవినీతి జరగడం అనడాన్ని ఆయన తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. కేసీఆర్ పాలనలో అవినీతికి చోటే లేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీతో, మల్లికార్జున ఖర్గేతో ఎప్పుడైనా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించే ప్రయత్నం చేశావా..? అంటూ రేవంత్‌ను ప్రశ్నించారు. రేవంత్ పిచ్చి ప్రేలాపనలు చేస్తే తన్ని తరిమేస్తారని హెచ్చరించారు. రేవంత్ ను మించిన పొలిటికల్ బ్రోకర్ ఎవ్వరూ లేరన్నారు. తస్మాత్ జాగ్రత్త, కేసీఆర్ పాలనపై మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన సూచించారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు.

## అమెరికా కార్పొరేట్లను వదలని మాంద్యం భయాలు..

(మొదటి పేజీ తరువాయి)

2023లో రిటైల్ రంగం 17,456 మంది సిబ్బందిని తొలగించింది. 2022లో కేవలం 761 మంది ఉద్యోగాలు కోల్పోయారు. దీని ప్రకారం ఏడాది కాలంలో 2194 శాతం మంది నిరుద్యోగులుగా మారారు. ఫైనాన్సియల్ కంపెనీలు 17,235 మందిని (గతేడాదితో పోలిస్తే 1401 శాతం ఎక్కువ మంది) తొలగించాయి. ఫిన్‌టెక్ కంపెనీలు 4675 మంది ఉద్యోగులను గత రెండు నెలల్లోనే ఇంటికి సాగనంపాయి. మీడియారంగ కంపెనీలు సైతం 9738 మందిని తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాయి. ఒకవైపు పొదుపు చర్యలు, ఉద్యోగుల ఉద్వాసనకు దిగుతున్న అమెరికా కార్పొరేట్ కంపెనీలు అమెరికా ఫెడ్ రిజర్వు తీసుకునే నిర్ణయాలపై కన్నేశాయి. మరోమారు యూఎస్ ఫెడ్ రిజర్వు కీలక వడ్డీరేట్లు పెంచితే ఆర్థిక మాంద్యం ప్రభావం మరింత పెరుగుతుందని చాలెంజర్ పేర్కొంది.

## ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో దాదాపు 80 కేసులు ఉన్నాయి. జమాన్ పార్క్‌లోని ఇమ్రాన్ ఖాన్ నివాసం వద్ద పెద్ద సంఖ్యలో పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) కార్యకర్తలు గుమిగూడారు. ఇమ్రాన్ ను అరెస్ట్ చేయొద్దంటూ నిరసనలు తెలిపారు. తోష్‌ఖానా అంటే ఖజానా అని అర్థం. ఇది పాకిస్థాన్ ప్రభుత్వ శాఖ కేబినెట్ డివిజన్ పర్యవేక్షణలో ఇది పని చేస్తోంది. రాజకీయ నేతలకు, అధికారులకు వచ్చే బహుమతులను ఇందులో ఉంచుతారు. అయితే బహుమతుల విలువ రూ. .30,000 కన్నా తక్కువగా ఉంటే, పాకిస్థాన్ అధ్యక్షుడు లేదా ప్రధానమంత్రి దానిని తన వద్ద ఉంచుకోవచ్చు. అంతకంటే ఎక్కువ ఖరీదు అయితే చట్టం ప్రకారం తోష్‌ఖానాలో ఉంచాలి. ఇమ్రాన్ ఖాన్ పీఎంగా ఉన్న టైమ్ లో ఖరీదైన బహుమతులను తోష్‌ఖానాకు అప్పగించలేదని, తన వద్ద ఉంచుకున్నారని ఆరోపణలు నమోదయ్యాయి.

## ఎన్‌కౌంటర్‌లో మరో నిందితుడి కాల్చివేత

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఉమేష్ పాల్ హత్య కేసులో ఎన్‌కౌంటర్ల పర్వం కొనసాగుతోంది. తాజాగా మరో నిందితుడు విజయ్ చౌదరి అలియాస్ ఉస్మాన్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. కౌంధియారా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోతి, బెల్వా మధ్య ఉదయం 5.30 గంటలకు ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు ధూమంగంజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజేష్ కుమార్ మౌర్య తెలిపారు. అయితే, తన భర్తను సోమవారం తెల్లవారుజామున తీసుకెళ్లి బూటకపు ఎన్‌కౌంటర్‌లో పోలీసులు హతమార్చారని ఉస్మాన్ భార్య సుహాని ఆరోపించారు. కాగా, ఈ ఎన్‌కౌంటర్‌లో కానిస్టేబుల్ నరేంద్ర పాల్ చేతికి కూడా గాయాలయ్యాయి. 2005లో రాజు పాల్ హత్య జరుగగా, ఆ హత్య కేసులో ఉమేష్ పాల్ ప్రత్యక్ష సాక్షిగా ఉన్నాడు.

# టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం వద్ద ...ఉద్రిక్తత..

(మొదటి పేజీ తరువాయి)

**నిందితుడి ఫోన్‌లో...**

నిందితుడు ప్రవీణ్ 2017లో టీఎస్‌పీఎస్‌సీలో జూనియర్ అసిస్టెంట్ గా చేరి నాలుగేళ్ల పాటు వెరిఫికేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న క్రమంలోనే అక్కడికి వచ్చే మహిళల ఫోన్ నంబర్లను నిందితుడు తీసుకునేవాడని తేలింది. దరఖాస్తులోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి సదరు మహిళలతో సాన్నిహిత్యతం పెంచుకున్నాడు. పలువురు మహిళలలో శారీరక సంబంధం కూడా పెట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రవీణ్ సెల్‌ఫోన్‌లో ఎక్కువగా మహిళల నంబర్లు, వాట్సాప్ చాటింగ్‌లోనూ మహిళల నగ ఫొటోలు, వాట్సాప్‌లో న్యూడ్ చాటింగ్‌లు ఉండడాన్ని గుర్తించారు. ఏఈ పరీక్ష పత్రం కూడా రేణుక కారణంగానే లీక్ అయిందని పోలీసులు తేల్చారు.

**పరీక్ష పేపర్‌ను విక్రయించేందుకు ప్రయత్నించినట్లు గుర్తింపు..**

ప్రవీణ్ పెన్‌డ్రైవ్‌ను పరిశీలించిన పోలీసులు.. అందులో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్ పరీక్ష పేపర్ ఉందని, దాన్ని విక్రయించడానికి ప్రయత్నించాడని గుర్తించారు. ప్రవీణ్ కంప్యూటర్‌ను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. ఆ నివేదిక అందిన తర్వాత.. అతను, రాజశేఖర్ ఎవరెవరి కంప్యూటర్లను యాక్సస్ చేశారు ? ఏమేం పేపర్లు డౌన్‌లోడ్ చేశారనేది తేలుతుందని డీసీపీ వెల్లడించారు.

**మరికొన్ని పేపర్ల లీకేజీపై అనుమానాలు.. పలువురు అరెస్ట్**

ఏఈ పరీక్ష పేపర్లు తీసుకుని రూ.5 లక్షలు ఇచ్చిన రేణు, ఆమె భర్త.. మరోసారి 6 వ తేదీన ప్రవీణ్‌ను కలిసి ప్రశ్నపత్రాల కాపీలతోపాటు మరో రూ.5 లక్షలు ఇచ్చారు. పేపర్ల లీకేజీపై అనుమానం వచ్చిన టీఎస్‌పీఎస్సీ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రఘునాథ్ నేతఅత్వంలోని బఅందం.. ప్రవీణ్, రాజశేఖర్, రేణుక, లవుడ్యావత్ డాక్యా, రాజేశ్వర్, నీలేశ్, గోపాల్, శ్రీనివాస్, రాజేందర్‌లను అరెస్టు చేసింది. వారి నుంచి పెన్‌డ్రైవ్‌లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంది.

### టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు..

గ్రూప్-1లో తొలిసారిగా మల్టిపుల్ జబ్లింగ్

గతేడాది ఏప్రిల్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, అక్టోబర్ 16న పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఎక్కడాలేని విధంగా మల్టిపుల్ జబ్లింగ్ పద్ధతిని అనుసరించామన్నారు. 500 గ్రూప్-1 పోస్టులకు దాదాపు 2.87లక్షల మంది రాశారని చెప్పారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ప్రశ్నలు, సమాధానాలు మల్టిపుల్ జంబ్లింగ్ పద్ధతిని తీసుకువచ్చామని, ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమాలు జరగొద్దనే ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష అనంతరం అభ్యంతరాల స్వీకరణకు 5 రోజులు సమయం ఇచ్చామన్నారు. నిపుణులను సంప్రదించిన తర్వాత గ్రూప్-1 ఫైనల్ కీ ఇచ్చినట్లు చెప్పారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ వడపోత పరీక్ష మాత్రమేనని, అందుకే మార్కులు ఇవ్వట్లేదన్నారు. పరీక్షల నిర్వహణలో మానవ ప్రమేయాన్ని సాధ్యమైనంతగా తగ్గించామన్నారు.

పరీక్ష ముందురోజు లీకేజీ గురించి తెలిసింది..

ఇప్పటి వరకు ఈ ఏడాదిలో 26 నోటిఫికేషన్లు ఇచ్చామని, ఇందులో ఏడు పరీక్షలు పూర్తయ్యాయన్నారు. ఎనిమిదో పరీక్షగా టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ జరుగాల్సి ఉందన్నారు. 173 పోస్టులకు 33వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. 12న పరీక్ష నిర్వహించాల్సి ఉండగా.. 11న పోలీసుల నుంచి సమాచారం వచ్చిందని తెలిపారు. కాన్ఫిడెన్షియల్ సిస్టమ్ నుంచి ఇన్ఫర్మేషన్ ఎవరో హ్యాక్ చేసి, దుర్వినియోగం చేస్తున్నట్లు తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఆ తర్వాత రెండు రోజులు విచారణ జరిపి, తొమ్మిది మందిని అరెస్టు చేశారన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌కు ఐపీ అడ్రెస్‌లు తెలిసే అవకాశం ఉందని, ఆయన ఆరేడు సంవత్సరాలుగా పని చేస్తున్నారన్నారు. రాజశేఖర్ కీలక సమాచారం యాక్సెస్ చేసినట్టు భావిస్తున్నామని, రాజశేఖర్ సాయంతో ఏఎస్ఓ ప్రవీన్ పేపర్లు సంప్రదించాడని, ప్రవీణ్.. రూ.10 లక్షల కోసం పేపర్లు విక్రయించినట్లు తెలిసిందన్నారు.

నా పిల్లలు గ్రూప్-1 ప్రిలిమ్స్ రాయలేదు..

అత్యవసర పరిణామాల నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. నా కుమార్తె గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిందని, ప్రిలిమ్స్‌లోనూ ఎంపికైనట్లు వదంతులు వచ్చాయన్నారు. అయితే, తన పిల్లలు ఎవరూ గ్రూప్1 ప్రిలిమ్స్ రాయలేదని స్పష్టం చేశారు. వదంతులకు హద్దులు అంటూ ఉండాలన్నారు. తాను పుట్టింది మహబూబ్‌నగర్‌లోనేనని, చదువుకున్నది రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనేనని తెలిపారు. తన ఇద్దరు పిల్లలు పరీక్ష రాయలేదని, వారు రాస్తానంటే నేను టీఎస్‌పీఎస్సీ పోస్టు నుంచి తప్పుకుంటానని చెప్పానన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఉన్నత స్థాయిలో చాలా ప్రాంతాల్లో పని చేశానన్నారు. తెలంగాణ పిల్లలకు న్యాయం చేసేందుకు బాధ్యతగా పని చేస్తున్నానని, ప్రభుత్వం ఇచ్చిన కర్తవ్యాన్ని బాధ్యతగా నెరవేరుస్తున్నానన్నారు.

యథావిధిగా గ్రూప్-1 మెయిన్స్

ఏఈ పరీక్షపై రేపు నిర్ణయం తీసుకుంటామని, పరీక్షపై ఇంకా నివేదిక రావాల్సి ఉందన్నారు. ప్రవీణ్‌కు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 103 మార్కులు వచ్చిన మాట వాస్తవమేనన్న ఆయన.. 103 మార్కులు మాత్రమే అత్యధికం కాదన్నారు. అయితే, పరీక్షల్లో విజేతలు కాని వారు కోర్టులకు వెళ్లడం సాధారణమేనన్న ఆయన, తమ సమయం సగం కోర్టు కేసులకే సరిపోతుందన్నారు. పోలీసులు లీకేజీ కేసుపై చాలా వేగంగా స్పందించారని, లీకేజీలో ప్రమేయం ఉన్న ఐదుగురి ఉద్యోగాలు పోతాయని స్పష్టం చేశారు. ప్రవీణ్, రాజశేఖర్, రేణుక, రేణుక భర్త ఉద్యోగాలు పోతాయన్నారు. పూర్తిస్థాయి నివేదిక వచ్చాక వాస్తవం తెలుస్తుందన్న ఆయన.. కమిషన్‌లో నమ్మిన వాళ్లే గొంతు కోశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, గ్రూప్-1 మెయిన్స్ జూన్ 5 నుంచే యధాతథంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## తలనొప్పిగా మారుతున్న ఈడీ కేసులు




హైదరాబాద్, మార్చి 14,:ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ దూకుడు ఇసుమంతైనా తగ్గంచినట్లు కనబడటం లేదు. మార్చి 11న ఇదే కుంభకోణం కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ సుదీర్ఘంగా విచారించిన సంగతి తెలిసిందే. కవిత విచారణకు హాజరవ్వడానికి ముందు వరకూ ఈడీ, మోడీ, మొదానీ అంటూ తీవ్ర స్థాయలో విరుచుకుపడిన బీఆర్ఎస్ శ్రేణులు ఆ తరువాత ఈ కేసుకు సంబంధించి నిశ్శబ్దాన్ని పాటిస్తున్నారు. విచారణ తీరుపై కానీ, ఈ కేసు వెనుక కేసీఆర్ జాతీయ రాజకీయాలలో వేగాన్ని నియంత్రించే లక్ష్యం ఉందని కానీ విమర్శలకు ఫుల్ స్టాప్ పెట్టేశారు. ఈ కేసులో కవితను బయటకు తీసుకురావడానికి తెరవెనుక రాజీ ప్రయత్నాలు ఫలించేలా కనిపించాయనీ, అందుకే పార్టీ అధినేత కేసీఆర్ కవిత కేసు విషయంలో విమర్శలు వద్దనీ, టీవీ టాక్ షోలలో సైతం విమర్శలు చేయవద్దనీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు బీఆర్ఎస్ శ్రేణులే లోపాయికారీగా అంగీకరించారు. అయితే ఆ ప్రయత్నాలేమిటి? ఎవరిని కాంటాక్ట్ చేశారు? అన్న విషయాలు మాత్రం బయటకు రాలేదు. దీంతో ఈడీ కవితను ఈ నెల 16న మరో సారి విచారణకు రావాల్సిందని చెప్పినప్పటికీ బీఆర్ఎస్ దానికి పెద్ద సీరియస్ గా తీసుకోలేదు. తప్పని సరి లాంఛనంగానే ఈడీ కవితను మరోసారి విచారణకు పిలిచిందని భావించారు. అయితే ఈడీ మాత్రం ఈ కేసులో మనీ లాండరింగ్ ఉల్లంఘన, హవాలా లావాదేవీలు లాంటి ఆర్థిక అంశాల గుట్టుమట్ల నిగ్గు తేల్చే పనిలో ఉందని రాజకీయవర్గాలు అంటున్నాయి. దాదాపు ఎనిమిదిన్నర గంటలకు పైగా సుదీర్ఘంగా విచారించిన ఈడీ అధికారులు పెద్ద వ్యవధి ఇవ్వకుండానే కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే మళ్లీ విచారణకు రావాలసి ఆదేశించారంటే తొలి రోజు విచారణలో తమ ప్రశ్నలకు ఆమె ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేవని ఈడీ అధికారులు భావించినట్లేనని పరిశీలకులు చెబుతున్నారు. అసలు తొలి విచారణలో ఈడీ అధికారులు ఏయే అంశాలపై కవితను ప్రశ్నించారన్న విషయంలో ఇటు కవిత నుంచి కానీ అటు ఈడీ వర్గాల నుంచీ కానీ క్లియర్ కట్ సమాచారం లేదు. ఈ విషయాన్ని గోప్యంగానే ఉంచారు. అయితే రెండో సారి స్వల్ప వ్యవధిలోనే విచారణకురావాల్సిందిగా ఆదేశించడంతో ఈ సారి కవిత ఆర్థిక మూలాల విషయంలో ఈడీ దృష్టి సారించే అవకాశం ఉందనిఅంటున్నారు. అందుకే ఈ నెల 16న విచారణకు పలు డాక్యుమెంట్లను తీసుకు రావాల్సిందిగా ఈడీ అధికారులు కవితను ఆదేశించినట్లు చెబుతున్నారు. అన్నిటికీ మించి సౌత్ గ్రూపు నుంచి ఆప్ నేతలకు అందినట్లుగా చెబుతున్న రూ. వంద కోట్ల రూపాయల ముడుపుల విషయంలో కవిత నుంచి వివరాలు రాబట్టడమే లక్ష్యంగా ఈనెల 16న ఈడీ అధికారుల విచారణ ఉండే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. కల్వకుంట్ల కవిత ఆదాయ వివరాలు, వివిధ కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్నందున వాటి ఫైనాన్షియల్ ఆడిట్ రిపోర్టులు తీసుకురావాల్సిందిగా కూడా ఈడీ అధికారులు ఆమెను ఆదేశించారని చెబుతున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే అరెస్టయిన వారి నుంచి తీసుకున్న వాంగ్మూలాలకు అనుగుణంగా కవిత నుంచి వివరాలు రాబట్టిన ఈడీ అధికారులు.. కస్టడీలో ఉన్న పిళ్లయ్, మనీశ్ సిసోడియా వెల్లడించే అంశాల ఆధారంగా కవితను ఈ నెల 16న విచారించే అవకాశాలున్నాయంటున్నారు. పిళ్లయ్ కస్టడీ సోమవారం తో ముగియనుండగా, సిసోడియా కస్టడీ ఈ నెల 17న ముగియనున్నది.

## పోరుకు రెడీ అంటున్న కమ్యూనిస్టులు

హైదరాబాద్, మార్చి 14, :కామ్రేడ్లు ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కీలకమైన అయిదారు వేలమంది క్రియాశీలక కార్యకర్తలతో వచ్చే నెల 9వ తేదీన హైదరాబాద్‌లో ఉమ్మడి సమావేశం నిర్వహించాలని సీపీఐ, సీపీఎంలు నిర్ణయించాయి. ఉభయ పార్టీల నేతలు ఎంబీ భవన్‌లో సమావేశమయ్యారు. సీపీఐ తరపున కూనంనేని సాంబశివరావు, చాడ వెంకటరెడ్డి, సీపీఎం తరపున తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలకు అన్ని రకాలుగా సిద్ధం కావాలని నిర్ణయించారు. వచ్చే నెల జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశంలో క్యాడర్‌కు మార్గనిర్దేశం చేసేందుకు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలకు చెందిన జాతీయ నేతలను ఆహ్వానిస్తారు. ఎన్నికల నాటి పరిస్థితులను బట్టి బీజేపీయేతర పార్టీలతో పొత్తులుంటాయి. పొత్తులతో సంబంధం లేకుండా 10 వేలకు పైగా ఓట్లున్న.. దాదాపు 20 అసెంబ్లీ నియోజకవర్గాలపై దృష్టి సారించాలని నిర్ణయించారు. పొత్తులో భాగంగా ఆ స్థానాలను కోరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు రెండు పార్టీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకరిపై ఒకరు పోటీ చేసుకోకూడదనేది ప్రాథమికంగా నిర్ణయించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో సీపీఐ, సీపీఎంల పొత్తు వ్యవహారం ఇప్పటికీ గందరగోళంగానే ఉంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ పార్టీలకు పొత్తులో భాగంగా సీట్లు కేటాయించేది లేదని, కేవలం ఎమ్మెల్సీ స్థానాలు ఇచ్చి సరిపెడతామని బీఆర్ఎస్ అంటున్న ట్టు జరుగుతున్న ప్రచారంపై కామ్రేడ్లు ఇంకా గరంగరంగానే ఉన్నారు. అవసరమైతే కాంగ్రెస్‌తోనైనా పొత్తుకు వెనుకాడబోమని వామపక్షాలు భావిస్తు న్నట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

## శభాష్...నవ్య





వరంగల్, మార్చి 14, :స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య ప్రతి దఫా ఏదో వివాదంలో చిక్కుకుంటున్నారు. తొలి దఫా డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి పదవి, వైద్య ఆరోగ్య వంటి ప్రతిష్టాత్మకమైన శాఖను కేసీఆర్ ఇచ్చినా రాజయ్య అది నిలుపుకో లేకపోయారు. అవినీతి ఆరోపణలతో ఆయన మంత్రివర్గం నుంచి తొలిసారి బర్తరఫ్ అయ్యారు. అయినా 2018 ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ టిక్కెట్ ను తిరిగి రాజయ్యకే కేసీఆర్ కేటాయించారు. కానీ అది కూడా ఆయన నిలుపుకోలేని బలహీన పరిస్థితికి వెళ్లిపోయారు. ఒక మహిళ సర్పంచ్ పై లైంగిక వేధింపులకు పాల్పడటం నిజంగా సిగ్గుచేటు. అయితే ఆ వివాదాన్ని పెద్దల జోక్యంతో పరిష్కరించుకున్నా రాజయ్యకు మాత్రం ఆ మచ్చ తొలిగే ఛాన్స్ ఉండకపోవచ్చు. నిజానికి రాజయ్య లాంటి నేతకు రెండోసారి మంత్రివర్గంలోనైనా కేసీఆర్ స్థానం కల్పించి ఉండాల్సిందన్న కామెంట్స్ నిన్న మొన్నటి వరకూ వినిపించాయి. కానీ దళిత మహిళ సర్పంచ్ పట్ల ఆయన అనుసరించిన వైఖరితో ఆ మాత్రం సానుభూతి కూడా తుడుచు పెట్టుకుపోయింది. స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలు రాజయ్యను గుండెలో పెట్టుకున్నారు. వరసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. 2009, 2012 ఉప ఎన్నిక, 2014, 2018 ఎన్నికల్లో రాజయ్య వరసగా గెలిచారు. అంటే నాలుగు సార్లు ఆయన ప్రజామోదం పొందారు. ప్రజలు అలా ఆదరించినప్పుడు ఎలా వ్యవహరించాలి? అందరిని కలుపుకుని వెళ్లాలి. ఎవరినీ నొప్పించకూడదు. వీలయితే ప్రత్యర్థులను సయితం ఆకట్టుకోవాలి. కానీ జానకీపురం సర్పంచ్ నవ్య విషయంలో రాజయ్య వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకోవాల్సిన ఘటన. దళిత మహిళ సర్పంచ్ పై లైంగిక వేధింపులకు పాల్పడటం క్షమించరాని నేరం. అయితే ఇది ఎన్నికల ఏడాది కావడంతోనే రాజయ్య దిగివచ్చారన్నది అనేక మంది మాట. పార్టీ హైకమాండ్ కూడా మొట్టికాయలు వేయడంతో రాజయ్య హడావిడిగా సర్పంచ్ నవ్య ఇంటికి వెళ్లి క్షమించాలని వేడుకోవాల్సి వచ్చింది. తాను తెలియక చేసిన తప్పును క్షమించాలని కోరారు. జరిగిన పరిణామాలకు చింతిస్తున్నానని, తాను తప్పు చేశానని భావిస్తే మహిళలందరూ క్షమించాలంటూ రాజయ్య వేడుకోవాల్సిన పరిస్థిత తలెత్తింది. నిజానికి ఈ విషయంలో దళిత సర్పంచ్ నవ్యను అభినందించి తీరాల్సిందే. సొంతపార్టీ అని కూడా చూడకుండా సాక్షాత్తూ ఎమ్మెల్యేపైనే ఆమె పోరాటానికి దిగారు. నవ్య వద్ద పూర్తి ఆధారాలుండటంతోనే రాజయ్య తలవొంచక తప్పని పరిస్థితి వచ్చిందనేవాళ్లు లేకపోలేదు. ఈ విషయాన్ని నవ్య తన గ్రామ అభివృద్ధికి టర్న్ చేయడం కూడా అందరి ప్రశంసలను అందుకుంటుంది. తన గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ మీడియా ముందే రాజయ్యను కోరడంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కాకుండా జానకీపురం గ్రామానికి ఇరవై ఐదు లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయడం కూడా ప్రశంసలు అందుకుంది. జానకీపురంలోనే రామాయణ గాథలో సీత గుర్తుకు రాలేదా? అన్న ప్రశ్నలు కూడా రాజయ్యకు ఎదురవుతున్నాయి. రాజకీయాల్లోకి వచ్చిన మహిళలను చులకనగా చూసే వారికి రాజయ్య ఘటన ఒక గుణపాఠంగా చెప్పాలి

## బీజేపీ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



శంకరపట్నం ప్రజాపాలన, మార్చ్ 14:శంకరపట్నం మండల కేంద్రం అంబేద్కర్ కూడలిలో మంగళవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు, కేశవపట్నం ఎంపీటీసీ ఏనుగుల అనిల్ జన్మదిన వేడుకలు ఆదర్శ యూత్, భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వివిధ శాఖల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఏనుగుల అనిల్ ని గజమాలతో సత్కరించి, శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం వివిధ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జపాల్, మండల ఉపాధ్యక్షులు వీరార్జున్, నాయకులు రెడ్డి రమణారెడ్డి, శివారెడ్డి, రాజిరెడ్డి, అశోక్, శ్రీకాంత్,అనిల్,సాయి,ప్రకాష్, ప్రణయ్, భరద్వాజ్ .ఆదర్శ యూత్ సభ్యులు చెరుకు శివ, వంశీ సాయి, అఖిల్, హరీష్, అరవింద్, మని సాయి,రాజు,రాకేష్, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాంబాబు హాజరు**




బోనకల్ ,మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు ప్రతి నెల 14వ తారీఖున 'హెల్త్ మేళా' నిర్వహించాలనీ, టీబి పై అవగాహన, అనుమానితులకు టీబి పరీక్షలు నిర్వహించాలని, టీబి వ్యాధి గ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ ను అందజేయాలని, ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 8 మందికి కళ్ళే పరీక్షలు నిర్వహించారు. 20 మందికి న్యూట్రిషన్ కిట్స్ అందచేశారు. అదేవిధంగా ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపి సేవలు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాంబాబు తెలియజేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా 32 మంది మహిళలను పరీక్షించి వారికి అవసరమైన చికిత్సను అందించారు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారిని 5 మందిని గుర్తించారు. రొమ్ము ,గర్భకోశ సంబంధిత క్యాన్సర్ కొరకు స్క్రీనింగ్ పరీక్షలు పదిమందికి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాంబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి, గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్,మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, టిబి ఎస్ టి ఎస్ సందీప్ పాల్గొన్నారు.

## ఆస్కార్ అవార్డు రావడం పట్ల ఆర్ ఆర్ ఆర్ చిత్ర బృందానికి అభినందనలు...



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 14 ప్రజాపాలన ప్రతినిధి: ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డుని గెలుపొందిన ఆర్ ఆర్ ఆర్ చిత్ర బృందానికి ఎన్టీఆర్, నందమూరి కుటుంబం ఫ్యాన్స్ రంగారెడ్డి జిల్లాతరపున హృదయ పూర్వక అభినం దనలు అని ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం బిఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ తెలిపారు. ఆర్ ఆర్ ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఉత్తమ పాటగా ఆస్కార్ అవార్డును సొంతం చేసుకోవడం భారతీయ సినీ చరిత్రలో అపూర్వ ఘట్టం అని. తెలుగు జాతితో పాటు మన దేశం గర్వించదగిన విజయమిది అని,ఎన్టీఆర్, రామ్ చరణ్,స్వరకర్త కీరవాణి కి, గీత రచయిత చంద్రబోస్ గారికి, దర్శకుడు రాజమౌళి గారికి, నృత్య దర్శకుడు ప్రేమరక్షిత్ కి, గాయకులు రాహుల్ సిప్లిగంజ్ గారికి మరియు కాలభైరవ కి, ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు అని సందర్భంగా తెలియజేశారు. రానున్న రోజులో ఎన్టీఆర్ ఫ్యాన్స్ తరఫున ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నందమూరి అభిమానులు,మరియు ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆత్మీయ సమ్మేళనము ఏర్పాటు చేసుకొని, నియోజకవర్గం లో ప్రజలు కు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా నిట్టు జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కంటి వెలుగు లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, మార్చ్ 14, ప్రజాపాలన : ప్రజల కంటి సమస్యలను తొలగించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలలో 100 శాతం లక్ష్యాలను సాధించే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసి శిబిరం పనితీరు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 18 సం?ల వయస్సు నిండిన అందికీ కంటి పరీక్షలు నిర్వహించడం కోసం జిల్లా వ్యాప్తంగా 40 కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి ప్రతి శిబిరానికి ఒక బృందాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 153 గ్రామపంచాయతీలు, 78 వార్డుల్లో కంటి వెలుగు నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయడం జరిగిందని, 98 వేల 339 మంది పురుషులు, 1 లక్షా 10 వేల 825 మంది మహిళలు, 79 మంది ఇతరులకు పరీక్షలు నిర్వహించి రీడింగ్ అద్దాలు అవసరం ఉన్న 35 వేల 382 మందికి అందించడంతో పాటు 35 వేల 382 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఆర్డర్ చేసి 11 వేల 716 మందికి అందజేయడం జరిగిందని తెలిపారు. కంటి వెలుగు శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు, అవసరమైన వారికి రీడింగ్ అద్దాలను ఉచితంగా అందించడం జరుగుతుందని, కంటి సమస్య ప్రకారం ప్రిస్క్రిప్షన్ కొరకు ఆర్డర్ చేసి అందించడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరం పరిధిలోని అర్హత గల ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి 100 శాతం లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా? అనిల్, కంటి వెలుగు వైద్యాధికారి డా? వేదశ్రీ, డి.ఈ.ఓ.లు తేజస్విని, లావణ్య, ఆప్తాల్మిస్ట్ స్వాతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి




మంచిర్యాల టౌన్, మార్చి 14, ప్రజాపాలన: పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మంచిర్యాల బస్టాండ్ నుంచి డిపిఓ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం కార్యాలయం ముందు ధర్నా చేసి సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పరిశుద్ధ పనులు చేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రోజు రోజుకీ పేరుగుతున్నాయని, ఒక వైపు గ్రామాల్లోని ప్రజా ప్రతి నిధుల వేధింపులు మరోవైపు అధికారుల వేధింపులు తట్టుకోలేక, ప్రతి నెల జీతాలు రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న గ్రామపంచాయతీ కార్మికుల పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందని ఆరోపించారు. ఆత్మహత్యల నివారణకు ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి సాగర్, దుమ్మల సుధాకర్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సాయి కృష్ణ జిల్లా కోశాధికారి, చిన్నన్న, రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు, రవి, శంకర్, చందు, నర్సయ్య, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ ప్రగతి భవన్లో బందీగా మారింది: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



బోనకల్ ,మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి:రైతన్న రెక్కల కష్టంతో చెమటోడ్చి పంటలు పండిస్తుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సాగునీరు అందించడంలో విఫలమయ్యారని, నీటిపారుదల శాఖ ప్రగతి భవన్లో బందీగా మారిందని మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఆళ్లపాడు రెవెన్యూలో సాగునీరంధక ఎండిపోతున్న మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. పుస్తెలు తాకట్టుపెట్టి, దుక్కిటెద్దులను అమ్ముకొని, వ్యవసాయం చేస్తున్నామని, అయితే ఆ పొలాలకు సాగునీరందక చేతికొచ్చిన మొక్కజొన్న ఎండిపోతుందని రైతులు ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానదేవుడు కరుణించి పుష్కలంగా వర్షాలు కురిసి, సాగర్ నిండుకుండలా ఉన్నప్పటికీ రైతు పంట పొలాలలోకి సాగర్ జలాలు రావడం లేదంటే ఆ నిర్లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం లోని ప్రజాప్రతినిధులు, అధికారుల దేనిని పదునైన విమర్శలు చేశారు. రైతు సాగు చేసిన ప్రతి ఎకరాకి నీరందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన భరోసాతోనే రైతులు ఆరుతడి పంటలు సాగు చేస్తే, అధికారుల నిర్లక్ష్యంతో సాగునీరంధక పంటలు ఎండిపోయి రైతు ఆవేదన చెందుతుంటే ప్రజాప్రతినిధులకు, అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు? బోనకల్ బ్రాంచ్ కెనాల్ ఆయకట్టుకు సాగర్ జలాలను పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం వలన వందల ఎకరాలు ఎండిపోతున్నాయన్నారు. బోనకల్ బ్రాంచ్ కెనాల్ సంబంధించి అనేక మైనర్లలో వందల ఎకరాల మొక్కజొన్న ఎండిపోతున్న ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పంట పొలాలకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆమరణ దీక్ష చేపట్టిన ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావును ఆయన రైతుల తరఫున అభినందించారు.రైతులు సాగు చేసి నష్టపోయిన ప్రతి ఎకరా మొక్కజొన్న పంటకు రూ 75 వేలు, మిర్చి పంటలకు ప్రతి ఎకరాకు లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సరైన సమయంలో రైతులు తగు నిర్ణయంతో సమాధానం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటా రాంబాబు, బుక్య సైదా నాయక్, మందడపు తిరుమలరావు, ఉమ్మినేని కృష్ణ, బండి వెంకటేశ్వర్లు, కోయినేని ప్రదీప్, భాగం నాగేశ్వరరావు, బోయినపల్లి మురళి, తోటకూర వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## బోర్డు నిబంధనల మేరకు విధులు నిర్వహించాలి: డీఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 14 (ప్రజాపాలన,ప్రతినిధి) :జిల్లాలో ఇంటర్ పరీక్షల విధుల్లో ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇంటర్ విద్య కార్యాలయంలో పరీక్షా పర్యవేక్షకులకు (స్క్వాడ్ బృందాల) సమావేశం నిర్వహించారు. పరీక్షల సందర్భంగా కాపీయింగ్ ను నిరోధించడానికి, బోర్డు నియమ నిబంధనల అమలు గురించి పరిశీలించాలని సూచించారు. స్క్వాడ్ బృందాలు ఉదయమే పోలీస్ స్టేషన్ కు చేరుకొని ప్రశ్నాపత్రం తీసుకెళ్లే సెట్ , సమయం తదితర అంశాలను పరిశీలించాలని అన్నారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల్లో డ్యుయల్ డెస్క్ లు, సీసీ కెమెరాలు, ఇంటర్నెట్, కంప్యూటర్, ప్రింటర్ తదితర సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. విద్యార్థుల హాజరు, మాల్ ప్రాక్టీస్ తదితర అంశాలపై రోజువారీ నివేదికలు ఎప్పటికప్పుడు రాస్తూ సంబంధిత కేంద్ర నిర్వాహకుల సంతకాలు తీసుకోవలని అన్నారు. పరీక్షల నిమిత్తం 20 పరీక్షా కేంద్రాలున్నాయని ఇందులో 11 ప్రభుత్వ, 6 ప్రభుత్వ రంగ, 3 ప్రైవేటు కళాశాలలున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ 'సుమన్, డీఈసీ సభ్యులు నైతం శంకర్, సీ.హెచ్ తిరుపతి, వివిధ స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా రిటైర్డ్ బి ఎస్ ఎన్ ఎల్ ఎగ్జిక్యూటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):ఆల్ ఇండియా రిటైర్డ్ బి ఎస్ ఎన్ ఎల్ ఎగ్జిక్యూటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. హైద్రాబాద్ లక్డిక పూల్ లోని వాసవి సెంటర్ లో జరిగిన ఆల్ ఇండియా రిటైర్డ్ బి ఎస్ ఎన్ ఎల్ ఎగ్జిక్యూటివ్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి సర్కిల్ సమావేశం లో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ప్రహ్లాద రాయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ సర్కిల్ అధ్యక్షుడు నేరెళ్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా ప్రహ్లాద రాయ్ మాట్లాడుతూ పించను సవరణ గురించి సభ్యులకు తెలియజేశారు. రానున్న 2 సంవత్సరాల వరకు నూతన కార్యవర్గం తమ భాధ్యతలు నిర్వర్తిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల కోటేశ్వరరావు తో పాటు సర్కిల్ సెక్రటరీ ఎస్.మహేశ్,ట్రెజరర్ లక్ష్మయ్య, జయరాం దక్షిణా మూర్తి పాండురంగరావు, టి ఎల్.నరసింహం, బి. వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 15, మార్చి 2023

# ప్రీతి బలవన్మరణం వ్యవస్థల వైఫల్యమే!

మెడిసిన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తూ హాస్పిటల్ విధుల్లో పాల్గొంటున్న ధరావత్ ప్రీతి నాయక్, సీనియర్ పెడుతున్న వేధింపులని భరించలేక ప్రాణాలని తీసుకోవటం విషయాన్ని అర్థం చేసుకున్న వారి మనసులని కలచి వేసింది. ఇటువంటి అనేక మంది అసాధారణ విద్యార్థులు, విద్యార్థినులు ప్రాణాలు తీసుకునే పరిస్థితులకి విద్యా సంస్థలలో మారని కుల-లింగ సంస్కృతి కారణమని మనకు సెంథిల్ కుమార్ నుండి రోహిత్ వేముల, పాయల్ తడవి, ఇంకా అనేక మంది బలవన్మరణాలు పదే పదే తెలియచేశాయి. ఈ నేపథ్యంలో, అనేక విద్యా సంస్థల్లో, ముఖ్యంగా వైద్య విద్యా సంస్థల్లో ప్రబలిన వేధింపులతో కూడిన తీవ్ర పని వత్తిడి, అమలవ్వని లింగ వివక్ష, కుల వివక్ష వ్యతిరేక నియమాలు అత్యవసరంగా పట్టించుకోవాల్సిన అంశాలుగా విద్యార్థి ఉద్యమాలు బయటికి తెచ్చాయి. అణగారిన సమూహాలకు చెందిన యువకులు ఉన్నత విద్యా సంస్థల్లో ఎదుర్కొనే సవాళ్ల గురించి 2016లో రోహిత్ మరణంతో మొదలయిన చర్చకి అణగారిన వర్గానికి చెందిన యువతులు ఉన్నత విద్యలోకి రావటం గురించిన చర్చ కూడా తోడవ్వాల్సిన సమయం వచ్చింది. 1942లో అఖిల భారతీయ అణగారిన వర్గాల మహిళా సదస్సులో బాబాసాహెబ్ అంబేద్కర్ మాట్లాడుతూ 'మీ పిల్లలకి చదువు చెప్పించండి. వారిలో పైకి రావాలనే ఆశ కల్పించండి. తొందర పడి పెళ్లిళ్లు చెయ్యకండి. పెళ్లి ఒక గుదిబండ. వాళ్ళ కాళ్లపై వాళ్ళు నిలబడగలిగే వరకూ వారిపై ఇంత పెద్ద బాధ్యత మోపకండి. పెళ్లయిన ప్రతి అమ్మాయి భర్తకి బానిసలా పడి ఉండకుండా, అతడికి స్నేహితురాలిగా, అతనితో సమానంగా నిలబడగలిగేటట్లు తయారుచేయండి' అంటూ సందేశమిచ్చారు. స్త్రీలకు పురుషులతో అన్ని రకాల సమానత్వం రాకుండా ఆధునిక భారతదేశం తయారవదని బలంగా నమ్మిన స్త్రీవాది మన రాజ్యాంగ నిర్మాత. ప్రాతినిధ్యం, అందరి భాగస్వామ్యంతో కూడిన ప్రజాస్వామిక సంస్కృతిని, వ్యవస్థలను నిర్మించాలనే అంబేద్కర్ విస్తృత ప్రాపంచిక దృక్పథం, తాత్వికతలో, భాగంగా ఈ స్త్రీ వాదాన్ని చూసుకున్నప్పుడు ధరావత్ ప్రీతి నాయక్ ఎదుర్కొన్న పరిస్థితులు అర్థం చేసుకోవటానికి అవకాశం ఏర్పడుతుంది. కులీన దృక్కోణంలో మునిగిన ప్రధాన స్రవంతి, మన కుల సమాజంలో అణగారిన కులాల, సామాజిక వర్గాల స్త్రీలని పని చేసే కూలీలుగానో, కట్టు బానిసలుగానో, మంచీ మర్యాద లేని స్త్రీలుగానో, 'క్యారక్టర్' లేని స్త్రీలుగా పరిగణించటం నేర్పింది. అనేకానేక ప్రభుత్వ పథకాలు, అవి జనాభా నియంత్రణ విధానం నుండి రైతు ఆత్మహత్యల పరిహార పథకాల వరకూ, కుల ధ్రువీకరణ పత్రాల నుండి ఆషా వర్కర్ల విధి విధానాల వరకూ, ఆయా స్త్రీలపై అత్యాచారాల సందర్భంలో న్యాయస్థానాల నిర్లక్ష్యం నుండి సంక్షేమ హాస్టళ్లలో ఇప్పటికీ అమలయ్యే అవమానాలు, క్రూరత్వం, దోపిడీ - ఎక్కడ చూసుకున్నా వారిని తెలివి, మతి, మర్యాద లేని మందలాగా తప్ప మర్యాద, ఆత్మాభిమానం, వ్యక్తిత్వం ఉన్న మనుషుల్లాగా చూడటం ఇప్పటికీ అతి తక్కువ. ఎంత స్త్రీవాదం వచ్చినా, ఆధిపత్య కులాల స్త్రీలతో సహా సమాజంలో, తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప, ఆయా స్త్రీలంటే చులకన, చిన్న చూపు, ముఖ్యంగా లైంగిక పరమైన చిన్న చూపు ఇప్పటికీ 'సాధారణమే'. వారి ప్రాణాలకి, మర్యాదకి, శరీరాలకి దక్కాల్సిన మానవత్వాన్ని ఈ సమాజం ఆపాదించటం ఇప్పటికీ 'అసాధారణమే'. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్న అంబేద్కర్ అణగారిన వర్గాల స్త్రీలు తమ ఆత్మగౌరవం ఎట్టి పరిస్థితుల్లో నిలబెట్టుకోవాలని, సమాజం విధించిన వివిధ రకాల బానిసత్వాన్ని వదులుకోవాలని పిలుపునిచ్చారు. అయినా ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు ఈ మార్పు రాకుండా బలంగా అడ్డుకుంటూ వస్తున్నాయి. బంజారా సమూహానికి చెందిన ప్రీతి మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందే స్థాయి దాకా రావటం మన స్వాతంత్ర్యానంతర సమాజంలో ఇప్పటికీ అసాధారణమే. ఇతర అణగారిన సమూహాల్లో లాగే ఈ సమూహంలో కూడా ఉన్నత విద్య నభ్యసించగలిగే యువత, అధిపత్య కులాలతో పోలిస్తే తక్కువ, అందులో యువతుల శాతం మరింత తక్కువ. 2021లో కూడా ఉన్నత విద్యలో షెడ్యూల్డు తెగల స్త్రీల శాతం కేవలం 2.8% మాత్రమే. ఆర్థిక స్తోమత సాధించి, పిల్లలందరినీ చదివించగలిగే ప్రీతి నాయక్ కుటుంబాల వంటివి అతి తక్కువ. తమ సమూహంలో కూడా వుండే సెక్సిజంని అధిగమించి ఆడ పిల్లలని చదివించటం ఒక పెద్ద అడుగు. తమ సమూహ స్త్రీలని చులకనగా చూసే అవకాశం ఉందని తెలిసిన ఆ తండ్రి ఆడపిల్లలని జాగ్రత్తగా చూసుకుంటూ ప్రతి అడుగులోనూ అండగా ఉన్నట్లు అర్థమవుతోంది. చిన్నప్పుడే పెళ్లి చెయ్యకుండా అమ్మాయిలని ఉన్నత చదువులకి పంపించిన కుటుంబం ప్రీతిది. అయితే, అణగారిన సమూహాల్లోని ఆడపిల్లలని కుటుంబాలు ఎంత జాగ్రత్తగా చూసుకున్నా, ఇతర వ్యవస్థలు ఈ యువతులని అంతే జాగ్రత్తగా, మర్యాదగా చూసుకునే సంస్కృతి ఏర్పడకపోతే ఏమవుతుంది? అంబేద్కర్ తన రాజ్యాంగ రచనల్లో సమానత్వాన్ని స్థాపించాలంటే అసమానతలని నిర్మూలించటానికి ప్రతి వ్యవస్థలోనూ సంస్థాగత చర్యలు తీసుకోవాలని, ఆ చర్యలకి చట్టబద్ధత వుండాలని చెపుతూ వచ్చారు. ప్రీతి విషయంలో కూడా సంస్థాగత కట్టుబాట్లు, చర్యలు చేపట్టకపోవటం, వేధింపులతో కూడుకున్న సంస్థాగత సంస్కృతి ఆమె ప్రాణాలని తీసుకుంది. ఆడపిల్లలని చదివించాలి, స్త్రీలు ముందుకెళ్లాలి అని చెప్పే ప్రభుత్వం, ఎట్లా అయినా సఫలీకృతులయిన స్త్రీలని హీరోయిన్లని వెన్ను చరిచే సమాజం రెండూ కూడా ఆయా స్త్రీలు పని స్థలాల్లో ఎదుర్కొనే లింగపరమైన చులకన భావాన్ని ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతున్నాయి. స్త్రీలు కాబట్టే వారికి బుర్ర తక్కువ ఉంటుందని, సరిగ్గా పని చెయ్యరని, అందులో అణగారిన వర్గాల స్త్రీలయితే అసలు ఏ మాత్రం పనికిరాని వాళ్ళని ప్రతి చోటా అవమానాల పాలు చెయ్యటం చాలా మామూలు. చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి వరకూ ఈ అవమానాలు ఎదుర్కోవటం పని స్థలాల్లో స్త్రీలకి రోజువారీ అనుభవం. దీన్ని వేధింపుగా కొత్త చట్టాలు కొంత మేరకు తమ పరిధిలో గుర్తించాయి గానీ లైంగిక వేధింపులంటే ఎక్కువగా ఇతర సెక్స్ పరమైన వేధింపులపై దృష్టి పెట్టటమే ఇప్పటికీ సాధారణం. స్త్రీలుగా పని స్థలాల్లో ఎదుర్కొనే ప్రధానమైన వేధింపులు అందరి ముందూ చులకనగా మాట్లాడటం, పని రాదని అందరికీ చెప్పటం, ఆమె చేసే పనులని అప్రధానం చెయ్యటం, వారు మాట్లాడేది సీరియస్‌గా తీసుకోకపోవటం, ప్రమోషన్ ఇవ్వకపోవటం, ఇలా ఇవన్నీ లింగపరమైన వేధింపులే. ఆయా స్త్రీలు స్వతంత్రులుగా వ్యవహరిస్తే సరేసరి. సామర్థ్యం, ఆత్మాభిమానం వున్న ప్రీతి పని చేసే స్థలంలో వృత్తిపరమైన అవమానాన్ని తట్టుకోలేక పోయింది. మన సమాజంలో విశ్వవిద్యాలయాలతో సహా ఇటువంటి సంస్థాగత సంస్కృతి మారలేదు. ప్రత్యేకంగా వైద్య ఉన్నత విద్యనే తీసుకుంటే అవి దీనికి తగినంత బడ్జెట్లు కేటాయించకుండా, తగినంత మంది వైద్యులను ఆస్పత్రుల్లోకి తీసుకోకుండా, ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రులు అన్నీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులపై ఆధారపడేలా చెయ్యటం దీనికి నేపథ్యం. వైద్య విద్య, అన్ని ఉన్నత విద్యల్లానే, తీవ్రమైన అధికార అసమానతలతో కూడుకుని ఉంటుంది. వనరులు సమకూర్చటం, పని స్థలాల్లో అమలు చెయ్యాల్సిన మౌలిక చట్టాలు ఇక్కడ వర్తింపచెయ్యటం, లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయడం, థోరాట్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తయారు చేసిన కుల వేధింపుల నిరోధక మార్గదర్శకాలు అమలు చెయ్యటం వైద్య విద్యా వ్యవస్థను ప్రజాస్వామ్యీక రించటానికి అవసరమైన అడుగులు.

# రోత పుట్టిస్తున్న తెలుగు రాజకీయాలు




భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత గత వారం తన మందీ మార్బలంతో ఢిల్లీ వచ్చి మహిళలకు రిజర్వేషన్ కావాలంటూ జంతర్ మంతర్ వద్ద రోజంతా ధర్నా చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన 8 ఏళ్ల తర్వాత ఆ పార్టీకి మహిళా రిజర్వేషన్లు ఎందుకు గుర్తుకు వచ్చాయో అందరికీ తెలుసు. ఈ ధర్నాలో పాల్గొని, కవితకు అండగా నిలిచిన వామపక్ష నేతలకు ఇంకా బాగా తెలుసు. కేసీఆర్ తొలిసారి ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా స్థానం కల్పించలేదు. ఆ తర్వాత కేవలం ఇద్దరు మహిళలకే అవకాశం ఇచ్చారు. ఆ సమయంలో కవితకు మహిళా రిజర్వేషన్ ఎందుకు గుర్తుకురాలేదు? మద్యం కుంభకోణంలో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్టు అయిన తర్వాత తనను ఈడీ విచారణకి పిలిపించడం ఖాయమని తెలియడంతో తానేదో పెద్ద ప్రజా నాయకురాలిగా గుర్తింపు పొందేందుకు, తనపై ఆరోపణల నుంచి జనం దృష్టి మళ్లించేందుకు కవిత ఈ ధర్నా నిర్వహించారని స్పష్టమవుతోంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కూడా తన స్వంత కూతురు మద్యం వ్యాపారం చేస్తే మందలించాల్సిందిపోయి దాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం దారుణం. మోదీ ప్రభుత్వం తమలాంటి అమాయకులను ఈడీ కేసుల్లో ఇరికిస్తున్నారంటూ మరికొందరు అవినీతిపరులతో లేఖ రాయించి పబ్బం గడుపుకోవాలని ఆయన ప్రయత్నించారు. కవితను ఈడీ విచారణకు పిలిపిస్తే ఆమెకు మద్దతుగా మంత్రివర్గంలో ఉన్న తన కుటుంబసభ్యులు కేటీఆర్, హరీశ్‌లతో పాటు అనేకమంది మంత్రులు, కార్యకర్తలను ఢిల్లీకి పంపించి సంఘీభావం తెలిపేందుకు కేసీఆర్ ప్రయత్నించిన తీరు, కోట్లాది రూపాయలు కటౌట్లకు, ప్రచారానికి వెచ్చించిన తీరు ఎవరికైనా ఏహ్యాభావం కలిగిస్తుంది. గతంలో తన స్వంత పార్టీ సభ్యుడు ఆలె నరేంద్ర ఏదో కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నారన్న పేరుతో పార్టీ నుంచి బహిష్కరించిన కేసీఆర్ అదే నీతి తన స్వంత కూతురు కవిత విషయంలో ఎందుకు వర్తింపచేయలేదు? తన మంత్రివర్గంలో సహచరుడైన ఈటల రాజేందర్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించి పార్టీ నుంచి బయటకు పంపేంతవరకూ నిద్రపోని కేసీఆర్ కవిత విషయంలో మాత్రం హంగామా ఎందుకు సృష్టిస్తున్నారు? స్వంత కూతురుకు ఒక నీతి, ఇతరులకు మరో నీతా? అసలు ఢిల్లీ మద్యం వ్యాపారంలో కవిత ఎందుకు పాల్గొనాల్సి వచ్చింది? హైదరాబాద్, నిజామాబాద్, ఇంకా తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో వేల కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడి స్వాహా చేసింది చాలక చివరకు తాను ఒక మహిళనని కూడా మరిచిపోయి, కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించేందుకు కాదా ఆమె ఈ వ్యాపారంలోకి దిగింది? తెలంగాణలో జరుగుతున్న గలీజ్ దందాలను ఢిల్లీకి కూడా విస్తరింపచేసి, హవాలా మార్గంలో కోట్లాది రూపాయలు ఢిల్లీకి పంపి బినామీల పేరుతో మద్యం వ్యాపారం చేస్తే ఎవరూ గమనించరని ఆమె భావించినట్లు కనపడుతోంది. అరుణ్ రామచంద్రపిళ్లై, అభిషేక్ బోయినపల్లి, బుచ్చిబాబులు ఎవరో తనకు తెలియదని, ఢిల్లీకి వచ్చి హోటల్‌లో మంతనాలు చేయలేదని కవిత చెబితే వినడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అమాయకులు కాదు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాల్లో అవినీతిపరుల ఆటకట్టించేందుకు ఇలాంటి దర్యాప్తు సంస్థల పనితీరును కట్టుదిట్టం చేశారు. అధునాతన టెక్నాలజీ ద్వారా ఎవరూ తప్పించుకుపోకుండా చూడాలన్నారు. 'మీరు ఎవరో ఏదో అంటున్నారని ఆలోచించకండి, నిజాయితీగా మీ పని మీరు చేసి అవినీతిపరులను తుదముట్టించండి' అని ఆయన వారి భుజం తట్టిన తర్వాత అధికారులు నిర్భయంగా పనిచేయడం మొదలుపెట్టారు. కవిత లాంటి అనేక మంది తాము తప్పుచేయకపోతే భయపడాల్సిన అవసరం లేదు. కాని తాము తప్పు చేశామని తెలిసినందువల్లే వారు గగ్గోలు పెడుతూ, మోదీ ప్రభుత్వం తమపై కక్ష సాధిస్తున్నాదంటూ ఊరూ వాడా ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే తంతు. నాలుగేళ్ల క్రితం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు, మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేశారు. స్వంత బాబాయి హత్య జరిగితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన నాలుగేళ్ల హయాంలో నిందితులను గుర్తించి సాక్ష్యాధారాలతో సహా రుజువు చేసి శిక్షపడేలా చేసేందుకు అన్ని అవకాశాలున్నాయి. అయినా గత నాలుగేళ్లు పోలీసులు చేతులు ముడుచుకుని కూర్చున్నారు. తొలుత ఈ హత్య హత్య కాదని గుండెపోటు మరణమని చిత్రించేందుకు యత్నించారు. హత్య జరిగిన స్థలంలో సాక్ష్యాధారాలను తుడిచిపెట్టే ప్రయత్నం చేశారు. సిబిఐ విచారణకు తామే డిమాండ్ చేసి తర్వాత ఆ విచారణను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. సిబిఐ విచారణకు దిగిన తర్వాత ఒకరిద్దరు సాక్షులు అనుమానాస్పద స్థితిలో మరణించారు. బాబాయి కూతురు, చెల్లెలైన సునీత సిబిఐ విచారణకు పట్టుబట్టి విచారణ సరైన దిశలో జరిగేందుకు కారకురాలైతే చివరకు ఆమెనే హంతకురాలిగా ప్రచారం చేస్తున్నారు. వివేకానందరెడ్డి కుటుంబంలో ఆస్తుల తగాదాయే ఈ హత్యకు కారణమని హత్యకేసులో ప్రధాన నిందితుడైన అవినాష్ రెడ్డి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. చివరకు సిబిఐ పైనే ఆరోపణలు చేసే పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారాలు, నిందలు, బూతుల వర్షం కురిపిస్తున్నారు. అసలు అవినాష్ రెడ్డిని కాపాడేందుకు జగన్మోహన్ రెడ్డి, ఆయన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఎందుకు ప్రయత్నిస్తున్నారు? హత్య జరిగిన తర్వాత అవినాష్ రెడ్డి జగన్ కుటుంబ సభ్యులతో ఏమి మాట్లాడారు? గూగుల్ టేకౌట్ వంటి టెక్నాలజీ సహాయంలో సిబిఐ రంగంలోకి దిగి వేగంగా విచారణ జరుపుతుంటే తీగలాగితే డొంక కదిలినట్లవుతుందని జగన్ భయపడుతున్నట్లు స్పష్టమవుతోంది. దుర్మార్గమేమంటే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉన్న వారు సిబిఐని నిందిస్తున్నారు. రోత పుట్టించే విషయం ఏమంటే ఉభయ రాష్ట్రాల అధికార పక్షాల వారు ఢిల్లీ వీధుల్లో తెలుగు ప్రజల పరువు తీయడం. ప్రతి రెండో రోజూ జగన్ ప్రభుత్వం ఏదో ఒక కేసులో తమ అక్రమాలను సమర్థించుకునేందుకు దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పోరాడుతోంది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో ముంచేసి దివాళా తీసేసి భిక్షా పాత్ర పట్టుకుని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల చుట్టూ తిరుగుతోంది. ఇప్పుడు తన స్వంత బాబాయి హత్య కేసులో సిబిఐనే జగన్మోహన్ రెడ్డి వేలెత్తి చూపడం దారుణం. ఇక కేసీఆర్ రాష్ట్రంలో కాళేశ్వరం, మిషన్ భగీరథ, రియల్ ఎస్టేట్‌తో సహా అనేక అంశాల్లో లక్షల కోట్లు స్వాహా చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల దృష్టి మళ్లించేందుకు భారత రాష్ట్ర సమితి అనే పార్టీని పెట్టడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నవ్వుల పాలు చేస్తోంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో సొంత కుమార్తె ఇరుక్కుంటే చట్టాన్ని తన పని తాను చేసుకోనిచ్చే బదులు మొత్తం పార్టీని, తెలంగాణ ప్రజలను ఆమె ప్రయోజనాలకోసం ఉపయోగించుకునేందుకు ప్రయత్నించడమేమిటి?

# భగవత్ లెక్కలు కరెక్టేనా?

గడచిన చరిత్రకు సంబంధించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉంటాయి. మన చరిత్ర విషయంలో ఇది మరింత స్పష్టంగా కనపడుతుంది. సంప్రదాయాలు, కట్టుబాటులు, ఆహార అలవాట్లు, ఆరాధనా పద్ధతులు, వేషభాషల్లో మనంత వైవిధ్యం ఏ పెద్ద దేశంలోనూ లేవు. ఈ వైవిధ్యం ఇంకా తరగని గనిగానే ఉంది. తవ్వితీస్తే చీకటికోణాలే కాదు. మనం గమనించని వెలుగులెన్నో దొరుకుతాయి. ఇతర దేశాల కంటే ఎక్కువ శ్రమిస్తేనే ఆ వెలుగులు మనకు కనపడతాయి. మన చరిత్రకారులకు ఎక్కడా లేని విషమ పరీక్షలు ఉన్నాయి. ప్రత్యక్ష అనుభవ సారంతో నిజ జీవితాలను చిత్రీకరించిన పుస్తకాలు మన చరిత్రలో చాలా అరుదు. కాళిదాసుడు మనకు మహాకవి. సంస్కృత సాహిత్యంలో ఆయనతో తూగ గలిగిన కవులను వేళ్లమీద లెక్కపెట్టవచ్చు. కానీ కాళిదాసు స్వీయ రచనలపై ఆధారపడి ఆయన ఏ కాలానికి చెందిన వ్యక్తో, ఏ ఆస్థానంలో ఉండే వారో ఇప్పటికీ నిర్దిష్టంగా చెప్పలేం. కాళిదాసుడి కాల నిర్ణయంపై వచ్చిన వ్యాసాలు వందల సంఖ్యలో ఉంటాయి. ఏకాభిప్రాయం మాత్రం శూన్యం. మన అష్ట దిగ్గజాల సంగతీ అంతే. దిగ్గజాల్లో ఎవరు కృష్ణరాయల ఆస్థానంలో కచ్చితంగా ఉన్నారనేది ఇప్పటికీ చిక్కుముడే. జరిగిన ఘటనలను ఒక కాలక్రమంలో పేర్కొనే అలవాటు మనకు లేదు. అశోకుడిని గొప్ప చక్రవర్తిగా మనమందరం పాఠాల్లో చదువుకున్నాం. కానీ 1837కు ముందు అశోకుడు ఊసే మన సంప్రదాయ రచనల్లో ఎక్కడా కనపడదు. జేమ్స్ ప్రిన్సెప్ అనే బ్రిటిషు అధికారి బ్రాహ్మి లిపిని చదవటం కనుక్కొన్న తర్వాతే మనకు అశోకుడి గురించి తెలిసింది. చరిత్రను ఉన్నదున్నట్లుగా కాకపోయినా కనీసం కొన్ని ముఖ్య సంఘటనలనైనా నమోదు చేయటంలో మన విముఖతను గమనించిన పాశ్చాత్య చరిత్ర కారులు మనకు చరిత్ర స్పృహే లేదని తేల్చారు. మన వేద, పురాణ, కావ్య, స్మృతి సాహిత్యాన్ని లోతుగా చదివినా చరిత్రకు కావాల్సిన దినుసులు కొన్నే లభిస్తాయి. కలియుగంలోని రాజ వంశాలు, రాజుల గురించి మన పురాణాలు చాలా చెప్పాయి. కానీ వంశాల జాబితాలు ఒక్కో పురాణంలో ఒక్కోలా ఉన్నాయి. ముందూ వెనుకల్లో ఎన్నో తేడాలు. శాసనాలు, నాణేలు, పురావస్తు శకలాలు, మౌఖిక సాహిత్యం, జానపద%--% గిరిజన గాథలు, విదేశీ యాత్రికుల అనుభవాలు.. ఇలా ఎన్నిటినో ఒక క్రమపద్ధతిలో అధ్యయనం చేస్తే మన చరిత్ర రూపురేఖలు కొంతే తెలుస్తాయి. సంఘటనల నమోదులో మన బలహీనతే ఇందుకు కారణం. కాళిదాసుని కాల నిర్ణయం లాగే ఇంకా పూర్తికానీ ఖాళీలెన్నో ఉన్నాయి. ఈ కఠోర శ్రమతో సంబంధం లేకుండా అప్పుడప్పుడు మనం ఆశ్చర్యపోయే వ్యాఖ్యలు కొన్ని వినపడుతూ ఉంటాయి. ఆరెస్సెస్ అధిపతి మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు అచ్చంగా అలాంటివే. బ్రిటీషు పాలనకు ముందు మన దేశంలో 70 శాతం మంది విద్యావంతులుగానే ఉన్నారనీ, నిరుద్యోగం అనేదే మనకు లేదని ఆయన ఘనంగా ప్రకటించారు. మనతో పోల్చితే ఆనాడు బ్రిటన్‌లో 17 శాతం మందే విద్యావంతులుగా ఉన్నారని చెప్పారు. మన విద్యా నమూనాని అంటే 70 శాతం మంది విద్యావంతులుగా ఉన్న దాన్ని బ్రిటన్‌లో ఘనంగా అమలు చేసుకున్నారనీ, అక్కడ 17 శాతం ఉన్న విద్యావంతుల నమూనాని ఇక్కడ అమలు చేశారని వ్యాఖ్యానించారు. ఫలితంగా భారత్ 17 శాతం విద్యావంతుల దేశంగా మిగిలిపోయిందని చెప్పారు. బ్రిటీషు పాలనకు ముందు కులం, వర్ణం ఆధారంగా విద్య విషయంలో భేదభావం చూపే పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ప్రజలను స్వయం ఉపాధి కర్తలుగా తీర్చిదిద్దేదిగా మన విద్య ఉండేదని కూడా వివరించారు. మన చరిత్రలోని ఏదైనా కీలక అంశం గురించి ఆరెస్సెస్ అధిపతి చెబితే గట్టిగా తీసుకునేవాళ్లు చాలా మంది ఉంటారు. ఇటీవల కాలంలో వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. సోషల్ మీడియా ప్రభావం అందుకు దోహదం చేస్తోంది. పూర్వ విద్యా వ్యవస్థ గురించి భగవత్‌లా ఇటీవల కాలంలో ఎవరూ ఈ తీరులో చెప్పలేదు. ఏ ప్రామాణిక చరిత్ర పుస్తకంలోనూ అలాంటి వ్యాఖ్యానాల్లేవు. బ్రిటీషు పాలకులు తమ పాలనను సుస్థిరం చేసుకోటానికి గ్రామాల్లో వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. ఆ క్రమంలో స్థల పురాణాలను, వంశావళులను కూడా వెలికితీశారు. కులాల ప్రస్తావనలు లేకుండా సార్వజనీన విద్య ఉందన్న విషయం ఏ నివేదికల్లోనూ వెలుగులోకి రాలేదు. భారత్‌లోనే కాదు ఏ ఖండంలోనూ 18వ శతాబ్దంలో 70 శాతం విద్యావంతులున్న దేశం లేదు. మన చరిత్రలో అన్నిటిని గొప్పగుణాలుగానే భావించి వాటిని పనికట్టుకుని వెతికే ఆలోచన ఉంటే తప్ప విద్య గురించి ఇట్లా మాట్లాడుకోలేం. మద్రాసు ప్రెసిడెన్సీకి గవర్నరుగా ఉన్న థామస్ మన్రో 1822, 1826ల్లో దేశీయ విద్య గురించి పరిశీలన చేసి చాలా విషయాలు చెప్పాడు. ప్రెసిడెన్సీలో ఆనాడు 12,000 వరకూ చిన్నస్థాయి పాఠశాలలు ఉండేవి. కాస్త పై స్థాయి పాఠశాలలు 4,000 ఉండేవి. వీటిల్లో మొత్తంగా 1,61,667 మంది విద్యార్థులు చదువుకునేవారు. మొత్తం ప్రెసిడెన్సీ జనాభా అప్పటికి కోటి 23 లక్షలు ఉండేది. ఆనాటి ఇంగ్లండు జనాభా కూడా ఇంచుమించుగా అంతే ఉండేది. కానీ అక్కడ విద్యార్థులు 15 లక్షల దాకా ఉండేవారు. మరి ఎవరికీ దొరకని లెక్కలు భగవత్‌కు ఎక్కడి నుంచి వచ్చాయి? నిశితంగా చూస్తే అవి లెక్కలు అనటానికి ఆధారాలు కనపడవు. సమాజంలో వృద్ధుల్నీ పిల్లల్నీ తీసివేయగా 70 శాతం మంది జనాభా వివిధ వృత్తుల్లో ఉంటారని భగవత్ భావించారని అనుకున్నా లెక్కలు కుదరవు. ప్రతి వృత్తికీ ఒక నైపుణ్యం ఉంటుంది. ఒక ఒడుపు ఉంటుంది. కాసేపు దాన్నే విద్య అనుకుందాం. అది పుట్టుకతో రాదు. నేర్చుకోవాలి. ఈ నేర్చుకోవటాన్ని విద్యగా పరిగణించితే 70 శాతాన్నే కాదు.. దాదాపు 90 శాతాన్ని విద్యావంతుల జాబితాలో వేయవచ్చు. ఇదే లెక్క అయితే ఇంగ్లండులో 90 శాతం మంది విద్యావంతులే! అన్ని సమాజాల్లోనూ అదే పరిస్థితి. ముందూ వెనుకా చూడకుండా మన సమాజంలో అవలక్షణాలను, వెనుకబాటు తనాన్ని ముస్లిం, బ్రిటీషు పాలకుల ఖాతాలోకి తోసివేయటంతో చాలా నిజాలు సమాధై పోతాయి.

## కోకట్ రాజీవ్ స్వగృహ ప్లాట్లు, వేలం: తాండూర్ ఆర్డీఓ అశోక్ కుమార్






వికారాబాద్ బ్యూరో 14 మార్చి ప్రజాపాలన : యాలాల్ మండలం, కొకట్ గ్రామ పరిధిలో గల మనోహర టౌన్ షిప్ లో గల రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లు, గృహాలకు ఈనెల 17, 18 తేదీలలో బహిరంగ వేలం వెయ్యనున్నట్లు తాండూర్ ఆర్డిఓ అశోక్ కుమార్ తెలియజేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఫ్రీ బిడ్డింగ్ రెండవ విడత సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ అప్రూవ్డ్ లేఅవుట్, అన్ని సదుపాయాలతో ఎలాంటి సమస్యలు లేని 54 గృహాలు, 14 ఓపెన్ ప్లాట్లకు ఈనెల 17, 18 తేదీలలో బహిరంగ వేలం వేయనున్నట్లు ఆర్డిఓ తెలియజేశారు. ఇందులో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్తు లాంటి అన్ని సదుపాయాలు సమకూర్చడం జరిగిందన్నారు. ఔత్సాహికులు వేలం పాటలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 100 గజాల నుండి 250 గజాల విస్తీర్ణం గల ప్లాట్లను మధ్యతరగతి వారికి ఉపయోగపడే విధంగా ఉంటాయని అన్నారు. గతంలో బహిరంగ వేలం నిర్వహించి విక్రయించిన తర్వాత మిగిలిపోయిన ప్లాట్లను, గృహాలను మరొకసారి బహిరంగవేలం నిర్వహించి విక్రయించడం జరుగుతుందన్నారు. వేలం పాటలో అత్యధిక పాట పాడి ప్లాట్లను దక్కించుకునే వారు మొత్తం డబ్బులు ఒకేసారి చెల్లించిన వారికి రెండు శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందని, అలాగే 90 రోజులలో మూడు విడతలుగా కూడా చెల్లించవచ్చని తెలియజేశారు. ఇట్టి బహిరంగ వేలంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్లాట్లు, గృహాలను సొంతం చేసుకోవాలని అన్నారు. ఇట్టి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేలంపాటలో పాల్గొనదల్చిన వారు పదివేల రూపాయల డీడిని అందజేయవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో అశోక్ కుమార్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిన్న అప్పల నాయుడు, ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపాడులో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం



బోనకల్, మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఈనెల 2వ తేదీ నుండి 14వ తేదీ వరకు గ్రామములో జరిగినటువంటి కంటి వెలుగు కార్యక్రమం గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు కంటి సమస్యలు డాక్టర్లకు వివరించడం జరిగింది. పరీక్షించిన డాక్టర్లు గ్రామ ప్రజలకు తగు సలహాలు సూచనలు ఇస్తూ కళ్ళజోళ్ళు మందులను సరఫరా చేసినారు. సుదీర్ఘంగా ఎనిమిది రోజులు జరిగినటువంటి కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. డాక్టర్లు వారి అనుభవాలు ప్రజలు నిరాశ చేందకుండ తగు సలహాలు సూచనలు అందజేశారు. మంగళవారం వరుకు గ్రామంలో 1130మంది కంటి వెలుగు కేంద్ర నికి వచ్చారు. వారిలో 342మంది కీ కంటి అద్దాలు , 108మందికి శుక్లాలు ఉండి ఆపరేషను కొరకు డాక్టర్లు గుర్తించారు. మిగతావారిని సాధారణ చికిత్స కోసం వచ్చారని ఆపరేషన్ కొరకు త్వరలో ఆపరేషన్లకు చేసుకొనేందుకు తగిన ఏర్పాట్లు చేసేందుకు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అంకితభావంతో పనిచేసిన డాక్టర్లకు, ఏఎన్ఎం లకు, ఐకేపి, ఆశ కార్యకర్తలకు, పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ మర్రి తిరుపతిరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, డాక్టర్ బుల్లిబాబు, డాక్టర్ ధనుంజయ్, డాక్టర్ శివ, ఏఎన్ఎంలు తిరుపతమ్మ, లలిత కుమారి, విజయరత్న, ఆశా కార్యకర్తలు పాల్గొని కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన సదస్సు



బోనకల్, మార్చ్ 14 ప్రజా పాలన ప్రతినిధి: నాబార్డ్ సహకారంతో మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో చిన్న బీరవల్లి గ్రామంలో కళా జాతర ద్వారా బ్యాంకు ఖాతాదారులకు లావాదేవీల గురించి, బ్యాంకు మేనేజర్ బి సీతారామ రాములు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పింఛన్ యోజన, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ గురించి, వ్యవసాయ లోన్స్, డ్వాక్రా మహిళల లోన్స్ చెల్లించుట గురించి తెలియజేశారు. డబ్బుల లావాదేవీల్లో ఆర్థిక నేరాలు జరగకుండా ఎలా ఉండాలో మ్యాజిక్ షో ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, శ్రీను, గ్రామ దీపికలు ప్రమీల, రమాదేవి, వసంత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానవుని గతిని నిర్ణయించేవి ఆర్థిక పరిస్థితులే..

**కానీ మత, సాంస్కృతిక రాజకీయ, పరిస్థితులు కావు**

**ఘనంగా కారల్ మార్క్స్ 140వ. వర్ధంతి**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కె.రామస్వామి, ఎం.ప్రవలింగం**



చేవెళ్ల మర్చి 14, (ప్రజాపాలన):ప్రపంచ కార్మికులారా ఏకం నుండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదించిన గొప్ప, ప్రపంచ చారిత్రకారుడు, కారల్ మార్క్స్ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నీవహించారు.చేవెళ్ల మండల కేంద్రంలోని అర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కారల్ మార్క్స్ 140 వర్ధంతి వేడుకలనుసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం ముఖ్య అతిథిగా పాల్గొని, అనంతరం వారు మాట్లాడుతూ కారల్ మార్క్స్ ప్రస్తుత జర్మనీలోని ట్రయల్ పట్టణంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో మే 5 1818లో జన్మించిన మార్క్స్ రాజకీయ ఆర్థిక శాస్త్రం ఎగోలియన్ తత్వశాస్త్రం చదువుకున్నారని అన్నారు.యుక్త వయసులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని స్థితిలో లండన్ లో జీవితం గడిపగా, లండన్ లోని మరో జర్మన్ ఆలోచన పొడైన పెడరిక్ యాంగిల్స్ తో కలిసి తన చింతన అభివృద్ధి చేసుకుంటూ పలు పుస్తకాలను ప్రచురించడని, 1848 నాటి కరపత్రమైన కమ్యూనిస్టు మేనిఫెస్టో వాటన్నిటిలోకి సుప్రసిద్ధమైనదని వారు తెలిపారు. 1894 లో దాస్ క్యాపిటల్ అనే గ్రంధాన్నిరచించిడని,మార్క్స్ ప్రకారం రాజ్యంలో ప్రజలందరి సాధారణ అసక్తులకు అనుగుణంగా నడుస్తున్నట్టుగా చూపించిన నిజానికి పాలకవర్గం ఆసక్తులను అనుగుణంగా నడుస్తాయని,గత సామాజిక ఆర్థిక వ్యవస్థ లాగానే పెట్టుబడుదారి వ్యవస్థలోని అంతర్గత సమస్యలు సమన్వయము వినాశనానికి దారితీసి దాని స్థానంలో కొత్త వ్యవస్థ అయినా సామ్యవాదం ఏర్పడుతుందని మార్క్స్ అభిప్రాయం అని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది మేధావులు కార్మిక సంఘాలు కళాకారులు మరియు రాజకీయ పార్టీలు మార్క్స్ యొక్క పని చెయ్ ప్రభావితమయ్యారని తరచుగా అతని ఆలోచనలను సవరించడం లేదా స్వీకరించడం జరుగుతుందని వారు అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదించి, ప్రాథమిక హక్కులను సాధించుకోవాలన్నా, మనకు కావాల్సిన న్యాయానని, ఉండాలన్న పోరాటమే దిక్కు అని,అయన ఆనాడే చెప్పాడని అన్నారు. ఆయన మర్చి, 14 1883 వ రోజున కారల్ మార్క్స్ తుది శ్వాస విడిశారని,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి మల్లిగారి సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ బికేఎంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య శ్యామ్ బండ ఎలిషా పాల్గొన్నారు.

## బోడుప్పల్లో వక్ఫ్ బోర్డు బాధితుల రిలే నిరాహార దీక్షలు




మేడిపల్లి, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో గల మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద వక్ఫ్ బోర్డు బాధితుల జేఏసీ అధ్వర్యంలో 17వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దిశలో బాలాజీ నగర్ వాసులు వెంకటేష్, అనిల్, ఉపేందర్ రెడ్డి, విజయ్, లక్ష్మినారాయణ కూర్చున్నారు. వారికి మద్దతుగా జేఏసీ కో చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త కిషోర్ గౌడ్, బీజేపీ కార్పోరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ , బీజేపీ నగర అధ్యక్షులు గోనె శ్రీనివాస్ ,బోడుప్పల్ వాసవి క్లబ్ సభ్యులు, జేఏసీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. కార్పొరేటర్లు కిరణ్ కుమార్ రెడ్డి, కొత్త దుర్గమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించక పోతే జేఏసీ కుటుంబ సభ్యులు ఆమరణ దీక్షకు కూడా వెనుకాడపోరని ఏకాభిప్రాయంగా హెచ్చరించారు.

## విలేఖరిపై జరిగిన దాడిని నిరసిస్తూ నిరసన తహశీల్దార్ కు వినతిపత్రం



బీరుపూర్, మర్చి 13 (ప్రజపాలన ప్రతినిధి) విలేఖరిపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం రోజున మండల పాత్రికేయులు బీర్పూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గత రెండు రోజుల క్రితం మెట్పల్లి పట్టణ ఆంధ్రజ్యోతి విలేఖర్ వేణుగోపాల్ రావుపై జరిగిన దాడిని నిరసిస్తూ టియుడబ్లుజె (ఐజెయు) జిల్లా శాఖ పిలుపు మేరకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూడూరి శోభన్ అద్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మండల విలేఖరులతో నిరసన తెలిపి తహశీల్దార్ శ్రీలతకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వలకు వారధిగా ఉంటు వార్తాల పరంగా సేవలు అందించే విలేకరులపై దాడులు చేయడం సరి కాదని వేణురావ్ పై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ గొడిసెల రమేష్ ప్రధాన కార్యదర్శి సాతర్ల మహేష్ గౌరవ అధ్యక్షులు సుంకరిపెల్లి రవీందర్ ఉపాధ్యక్షుడు చింత కృష్ణ శనిగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ ఐపాస్ దరఖాస్తులలో పది యూనిట్లకు ఆమోదం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 14 మార్చి ప్రజాపాలన : టీఎస్ ఐపాస్ ( తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు – ప్రాజెక్ట్ ల మంజూరు ప్రక్రియ ) క్రింద ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 17 యూనిట్లకు గాను 10 యూనిట్లను కమిటీ ఆమోదించినట్లు ఒక యూనిట్ ను రిజెక్ట్ చేస్తూ, మరో 6 యూనిట్లకు పరిశీలనలో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలియజేసినారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించెందుకు గాను దరఖాస్తు చేసుకున్న 17 మంది లబ్ధిదారులలో 10 మంది లబ్ధిదారులకు ఆమోదించినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఇంతకు క్రితం కమిటీ ద్వారా ఆమోదం పొందిన 21 మంది లబ్ధిదారులకు రూ. 54,50,227 లక్షల సబ్సిడీని ఆమోదించడం జరిగినదని, ఇందులో 08 మంది ఎస్సి లబ్ధిదారులకు 24.75 లక్షల రూపాయలు, 11 మంది ఎస్టి లబ్ధిదారులకు 29.51 లక్షల రూపాయల సబ్సిడీని అలాగే పావలా వడ్డీ క్రింద రూ. 25 లక్షల సబ్సిడీని సమావేశంలో కమిటీ లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలియజేసినారు. మహిళా లబ్ధిదారులకు 45 శాంతం, పురుషులకు 35 శాంతం సబ్సిడీ కల్పిస్తూన్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వివిధ శాఖలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పద్ధతి ప్రకారంగా స్క్రూటీని చేసి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల కుల ధ్రువీకరణ నిర్ధారించుకుని ముందుకు వెళ్లాలన్నారు. మంజూరైన యూనిట్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి బాబూమోజెస్, ఎల్ డి ఎం రాంబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేఘ, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలించాలని అవగాహన కల్పించిన డాక్టర్ పున్నం



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 14 ప్రజాపాలన ప్రతినిధి: క్షయ వ్యాధి నిర్మూలనకు కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డాక్టర్ పున్నం అన్నారు. మంగళవారం రోజున ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని సేరీగూడ గ్రామంలో దండు మైలారం పిహెచ్సి ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డాక్టర్ పున్నం మాట్లాడుతూ 20 25 సంవత్సరాల వరకు క్షయ వ్యాధి నిర్మూలించడం కోసం చర్యలు చేపడుతున్నమని డాక్టర్ తెలిపారు. అందులో భాగంగా ప్రజలు అప్రమత్తంగా ఉండి డాక్టర్ సలహాల సూచనలు రెండు వారాల వరకు విరమించిన దగ్గు ఆకలి మందగించడం బరువు తగ్గడం రాత్రిపూట జ్వరం రావడం చెమటలు పట్టడం ఉన్నట్లయితే డాక్టర్లు సంప్రదించాలని తెలిపారు. అయినా వారికి నెలకు 500 రూపాయలు నగదు తో పాటు ఉచితంగా మందులు పౌష్టికాహారం పదార్థాలు ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈర్లపల్లి సునీత, సూపర్వైజర్ జయలక్ష్మి, సి ఎ హెచ్ ఓ గోపాల్ రెడ్డి, టిబిహెచ్వి జ్యోతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫాంలు కుట్టడానికి మేరు కులస్తులకే ఇవ్వాలని వినతి



మేడిపల్లి, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల యూనిఫాంలు కుట్టడానికి మేరు కులస్తులకు ఇవ్వాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గం మేరు కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రుద్రంగి కరుణాకర్ మేరు, ప్రధాన కార్యదర్శి కర్నె మల్లేష్ మేరు, ముఖ్య సలహాదారులు సింగ్ విష్ణు మేరు, మునిగాల రాము మేరు, కొత్తకొండ మహేష్ మేరు మంగళవారం ఉప్పల్ మండల్ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం యూనిఫామ్ లు కుట్టడానికి మేరు కులస్తులకు ఇచ్చి, పని కల్పించి ఆర్థికంగా మేరు కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ జీవోను అమలు చేయనిచో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు.

## అవినీతిలో కూరుకుపోయిన సీఎం కేసీఆర్ పాలన: ఢిల్లీలో షర్మిలమ్మ దీక్షలో పాల్గొన్న రామ్ నాయక్



వైరా, మార్చి 14 (ప్రజా పాలన న్యూస్): లితెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని వైయస్సార్ తెలంగాణ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ధర్మసోత్ రామ్ నాయక్ అన్నారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తున్న దీక్షకు మంగళవారం ఆయన సంఘీభావం ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా రామ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక కుంభకోణాల్లో అవినీతిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి కోట్లాది రూపాయల అప్పులు చేశారని ఆరోపించారు. తక్షణమే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగిస్తూ కోట్లాది రూపాయలను దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే సీఎం కుటుంబ సభ్యులు చేస్తున్న అవినీతిపై విచారణ చేసి తగు చర్యలు తీసు కోవాలని కోరారు. లేనిపక్షంలో తమ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని రామ్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## పల్లె కృష్ణయ్యను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 14 ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల ప్రమాదానికి గురై, హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సెర్ప్ ఉద్యోగి, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ కు చెందిన ఏపీఎం పల్లె కృష్ణయ్య ను పరామర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మంచి వైద్యం అందించాలని డాక్టర్ల ను ఆదేశించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధైర్యం చెప్పారు.

# అక్రమ నిర్మాణాలను ఆపివేయాలి



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 14 ప్రజాపాలన ప్రతినిధి :పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో కుంట్లూరు గ్రామ సర్వేనెంబర్ 235, కన్జర్వేషన్ జోన్లో ఐదు ఎకరాలలో మున్సిపాలిటీ నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న కమర్షియల్ షెడ్లు. ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పు నరసింహ కమిషనర్ ఆఫీస్ లో దరఖాస్తు చేసి కమిషనర్ తో మాట్లాడడం జరిగింది. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీకి రావలసిన ఆదాయం రాకుండా కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి పోతుంది. కుంట్లురు గ్రామ, తొమ్మిదవ వార్డు, సర్వేనెంబర్ 235లో గత నాలుగు నెలలుగా మున్సిపాలిటీ నుండి ఎటువంటి పర్మిషన్లు లేకుండా కొంతమంది. పెద్దలు ప్రజాప్రతినిధుల ,సహకారంతో, కన్జర్వేషన్ జోన్లో 5 ఎకరాల లో కమర్షియల్ భారీ షెడ్లు నిర్మిస్తున్న, మున్సిపాలిటీ అధికారు లు. ఏమి పట్టనట్టే ఉంటున్నారు. కొన్ని కోట్ల రూపాయలు మున్సిపాలిటీలో దుర్వినియోగం జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు, ఈ అక్రమ నిర్మాణాల మీద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో , కంప్లైట్, చేయగానే, మున్సిపల్ కమిషనర్ను కొంతమం ది పెద్దలు లోపర్చుకొని, ఐదు ఎక రాలలో ఎటువంటి పర్మిషన్ లేకుండా మున్సిపాలిటీ అధికారం లో ఖాతరు చేయకుండా భారీ నిర్మాణాల నిర్మిస్తుంటే, అక్రమ నిర్మాణాలు కుల కొట్టకుండా, అతనిపైన చర్యలు తీసుకోకుండా, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో, వారికి పెనాల్టీ నేస్తమని, డోర్ నెంబర్ ఇస్తున్నారు. కమిషనర్ గారు ఇదేమిటని ప్రశ్నిస్తే అట్ల ఇవ్వచ్చు మా మున్సిపాలిటీకి ఆదాయం కావాలి కదా, అందుకని పెనాల్టీ చేస్తున్నామని ఒకవేళ పెనాల్టీ ఇవ్వకపోతే కచ్చితంగా కుల కొడతామని ,ఇప్పటికీ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని తప్పకుండా వాటిపైన చర్యలు తీసుకుంటామని అంటున్నారు. తప్ప కూలగొట్టే దాఖలాలు మాత్రం లేవు, అక్రమ నిర్మాణాల ద్వారా వచ్చే డబ్బులు అధికారులు ప్రజాప్రతినిధులు పంచుకుంటున్నా రు కాబట్టి, ఎన్ని అక్రమ నిర్మాణాలు కడుతున్న వారి దగ్గర డబ్బులు తీసుకొని, చూడనట్టుగానే ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణదారులకి పెనాల్టీ పేరుతో నెంబర్లు ఇవ్వకుండా నిర్మాణాలు కూ లదోసి, వారి పైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వారి పైన చర్యలు తీసుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. అక్రమ దారంలో నివారించి మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా రక్షించాలని కోరారు. ఇప్పటికీ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో 200 పైగా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని ఇంకా జరుగుతూనే ఉన్నాయని వీటిని వెంటనే నివారించాలని కోరారు.

## ఇంటింటా తెలుగుదేశం పార్టీకి విశేష ఆదరణ



మేడిపల్లి, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం ద్వారా విశేష ఆదరణ లభిస్తుందని మల్కాజ్గిరి పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జ్ తిరునగరి జోష్ణ, అడ్వైజర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్లో మంగళవారం డివిజన్ టీడీపీ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరునగరి జోష్ణ, కందికంటి అశోక్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. చిల్కానగర్ చౌరస్తా నుండి శివాలయం రోడ్డు మరియు కుమ్మరి కుంట, న్యూ రాంనగర్, ఆదర్శనగర్ కాలనీలలో ఇంటింటా తిరుగుతూ బొట్టు పెట్టి తెలుగుదేశం పార్టీకి మద్దతివ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే చిల్కానగర్ అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు తిక్క ప్రకాష్, నాయకులు రాములు యాదవ్, కొండ్రోన్ పల్లి, గిరిబాబు, శ్రీ రామ్, మల్లేష్ యాదవ్, గుడిసేలా మల్లేష్, దుండగుల స్వామి, డిఎం మౌలాలి, ఉమా, ఊర్మిళ, సంధ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ చదువు కుటుంబానికి వెలుగు

### వికారాబాద్ మునిసిపల్ కమీషనర్ శరత్ చంద్ర



వికారాబాద్ బ్యూరో 14 మార్చి ప్రజాపాలన : ప్రతి మహిళ చదువు కుటుంబానికి వెలుగుగా నిలుస్తుంది అని వికారాబాద్ మునిసిపల్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. మంగళవారం వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు నిర్వహిస్తున్నటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరుపుకుంటున్న సందర్భంగా మహిళలందరికీ మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మహిళ కూడా చదువుకోవాలని, వారి పిల్లలను కూడా ఉన్నత చదువులను చదివించాలని, అన్నీ సమస్యలకు చదువే పరిష్కారమని తెలిపారు. పొదుపు సంఘాల ద్వారా ప్రతి మహిళ కూడా పొదుపులు చేసుకొని వచ్చినటువంటి రుణాల ద్వారా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెలిపారు. ప్రతి మహిళ కూడా పోటీ తత్వాన్ని అలవర్చుకొని అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారం రోజులపాటు మహిళలకు నిర్వహించినటువంటి మెహందీ, రంగోలి, పాటల పోటీలలో గెలుపొందిన వారికి మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో సిబ్బందిని శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ తబిత, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వాసవి, మెప్మా డీఎంసీ రవికుమార్, మెప్మా టిఎంసి వెంకటేష్ పట్టణ, మహిళా సమైక్య అధ్యక్షురాలు రత్నమ్మ, కార్యదర్శి విజయలక్ష్మి, సి ఓ లు విశాలరాణి, భాగ్యలక్ష్మి, పురపాలక సంఘం మహిళా సిబ్బంది రిసోర్స్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

## పీలారం గ్రామ అభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ భారతమ్మ నర్సిములు



వికారాబాద్ బ్యూరో 14 మార్చి ప్రజాపాలన : గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని పీలారం గ్రామ సర్పంచ్ భారతమ్మ నర్సిములు అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలో గల పీలారం గ్రామంలో 15 లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు నుండి పార్క్ రోడ్డు వరకు 130 మీటర్ల రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కుమ్మరి గాలప్ప ఇంటి నుండి మొల్ల గూడ్ సాబ్ ఇంటి వరకు, రొంపల్లి ప్రభాకర్ ఇంటి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు, మైనుద్దీన్ ఇంటి నుండి తెలుగు గోపమ్మ ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి చిన్న సంగారెడ్డి ఇంటి వరకు, పెంటా రెడ్డి ఇంటి నుండి కురువ మల్లేశం కిరాణం షాప్ వరకు, తెలుగు సత్యమ్మ ఇంటి నుండి కుమ్మరి వెంకటయ్య ఇంటి వరకు, రాజేశ్వర్ రెడ్డి ఇంటి నుండి మంగలి అనంతి ఇంటి వరకు, సింగిడి కమాల్ రెడ్డి ఇంటి నుండి బూరుగుపల్లి సత్తిరెడ్డి ఇంటి వరకు, కుమ్మరి బుడ్డయ్య ఇంటి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు, మంగలి మల్లయ్య ఇంటి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు, తెలుగు రమేష్ ఇంటి నుండి ఈడిగి రమేష్ ఇంటి వరకు, గోరె జాన్ ఇంటి నుండి బీటీ రోడ్డు వరకు సీసీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయని వివరించారు. ఐదు లక్షల నియోజకవర్గ అభివృద్ధి నిధులతో అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులు త్వరలో చేపట్టనున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ఆదిలాబాద్



ఎర్రుపాలెం మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలం ఎర్రిపాలెంగ్రామం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చలో ఆదిలాబాద్ ఈనెల 16వ తారీఖున జరగబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని పార్టీ నాయకులతో పాదయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎర్రిపాలెం మండల ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాలకు మండల కాంగ్రెస్ పార్టీ నుండి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారుఅఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నాయకులు లిబట్టి విక్రమార్క మల్లుచే ఈనెల 16 తేదీ నుండి పాదయాత్ర చేయుట ఆదేశించినందున ఈ పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా బోర్డ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామం నుండి మొదలై జూన్ 15వ తారీకు ఖమ్మంలో ముగింపు అవుతుంది ఈయాత్ర 7 ఉమ్మడి జిల్లాలు, 39 నియోజకవర్గాలు మీదుగా 1365 కీమీ లు యాత్ర కొనసాగుతుంది.కనుక ఈ నెల 16వ తేదీన ఎర్రుపాలెం మండలం నుండి పెద్ద సంఖ్యలో ఈ పాదయాత్రలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ తరఫున కోరుతా ఉన్నాం ఈ పాదయాత్రను ప్రతి ఒక్కరు కార్యకర్తలు అనుబంధం సంఘాలు దిగ్విజయం చేయాలని మీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడువేమిరెడ్డి సుధారరెడ్డి. కోరార్ను ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కంటి వెలుగు క్యాంపు ను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రాంబాబు




మధిర రూరల్ మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో దెందుకూరు గ్రామంలో మంగళవారం నాడు కంటి వెలుగు క్యాంపును తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ బి రాంబాబు మండలం పరిధి లొని ప్రాథమిక దెందుకురును ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డ్స్ రిపోర్ట్ లు గురించి ప్రజలు కు అందించే ఆరోగ్య సేవలు గురించి ప్రాథమిక వైద్యులు డా. పృథ్విని పారా మెడికల్ సిబ్బంది నీ అడిగి తెలుసు కున్నారు. అదేవిదంగా సిబ్బంది హాజరు పట్టిక ఓపి సేవలు డెలివరీలు మొదలగు విషయాలు వైద్య సిబ్బందినీ అడిగినారు.ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భరత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా పిహెచ్సి పరిధి లో పలు చోట్ల టీబీ పై ప్రజలకు పారా మెడికల్ సిబ్బంది ద్వారా అవగాహన టీబీ పేషెంట్ల సేవలు గురించి టీబీ సిబ్బందికీ పలు సూచనలు ఇస్తూ ఒక టీబీ పాజిటీవ్ వ్యక్తికీ వైద్య పరీక్షలు చేసి వ్యక్తి గత కౌన్సలింగ్ డా. రాంబాబు నిర్వహించడం జరిగింది అనంతరం మధిర టౌన్ లో రాయపట్నం రోడ్డు లో షాధిఖానా లో జరుగుతున్న తెలంగాణ కంటి వెలుగు ప్రోగ్రాం సందర్శించి కంటి మిషన్ పని తీరు సిబ్బంది అందించే సేవలు గురించి అరా తీశారు. ఏది ఏమైనా ప్రజలకు అందుబాటులో ఉండి పారా మెడికల్ సిబ్బంది వైద్య సిబ్బంది సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి అని డా. రాంబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. పృథ్వి కంటి వెలుగు డా. ప్రశాంత్ డాక్టర్ సునీత గోలి రమాదేవి సనప గోవింద్ సుబ్బలక్ష్మి కౌసెల్యా టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ ల్యాబ్ సూపర్ వైజర్ శివ పిహెచ్సి స్టాఫ్ ఇతర పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చొక్కరపు రాజేందర్ 61 వ జన్మదిన సందర్భంగా రక్తదానం



మంచిర్యాల టౌన్, మార్చి 14, ప్రజాపాలన: రక్తదానం ప్రాణదానంతో సమానమని మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో తల సేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కోసం రక్తదానం చేసిన చొక్కారపు రాజేందర్ ను, ఆయన స్నేహితులను అభినందించారు. రహీమ్ బ్లడ్ డొనేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు అబ్దుల్ రహీమ్ సహకారంతో చొక్కరపు రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తాను తన స్నేహితులతో రక్తదానం చేయడం, యువతకు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తుల సంక్షేమం కోసం రక్త నిధికి సహకరిస్తున్న రహీం బ్లడ్ డొనేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు రహీం ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, రహీమ్ బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీమ్, హరితేజ సేవాదళం ఆర్గనైజర్ హరి ప్రసాద్ రక్త దాతలు చొక్కారపు రాజేందర్ గణపురం శ్రీనివాస్, ముత్యం మల్లేష్ , రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ కనకదుర్గను అభినందించిన సర్పంచ్ మమత, నాయకులు..



తల్లాడ, మార్చి 14 (ప్రజా పాలన న్యూస్ ): ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ సాధించటం ఎంతో గర్వకారణమని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. డాక్టర్ గ్రహీత గ్రామానికి చెందిన యనగందుల కనకదుర్గకు ఆమె ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. తమ గ్రామంలో విద్యానభ్యసించి డాక్టర్ సాధించడం శుభ పరిణామం అన్నారు. మన గ్రామ పేరు ప్రతిష్టలను రాష్ట్రవ్యాప్తంగా ఇమటింపజేసిన కనకదుర్గకు ఆమెతోపాటు నాయకులు అభినందనలు తెలిపారు. కనకదుర్గను అభినందించిన వారిలో ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, మారెళ్ళ మల్లిఖార్జున రావు, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, తదితరులు ఉన్నారు.

## ఏలూరు జిల్లా వాసికి వైద్య పరీక్షలు చేయించిన ఎన్జీవో శ్రీనివాస్..




తల్లాడ, మార్చి 14 (ప్రజా పాలన న్యూస్):ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా,ముస్నురు మండలం గోపవరం గ్రామ,నివాసులు దాసరి ప్రభుదాసు,లలితమ్మకు ఇద్దరు సంతానం,చిన్న కుమార్తెకు 13 సం,,ల క్రితం పెద్దల సమక్షంలో కులాంతర వివాహం జరిగింది,ఇద్దరు బాబులు,పెద్ద బాబు 7వ తరగతి,చిన్న బాబు 5వ తరగతి,భర్త గ్రామీణ వైద్యులు.. భర్త అయిన రాము బీసీ వర్గం,కుటుంబ కలహాలలో బాగంగా ద్విచక్ర వాహనంపై నుండీ అక్కసుతో ప్రణాళిక ప్రకారం వేగంగా నడిపి,క్రింద పడేసిన కారణంగా బలంగా నడుము భాగంలో వెన్నుపూసలో ఓ పొలుసు విరిగి,పెద్ద సమస్య ఏర్పడి 3 సం,,లు పైగా నరక యాతన అనుభవిస్తున్న సంగతీ విదితమే.. పేస్ బుక్,వాట్ సప్ నంబర్ ద్వారా బాధితురాలు మార్తమ్మ సేవా సొసైటీ నిర్వాహకులు, ఎన్జీవో ఇసనపల్లి శ్రీనివాస్ బృందాన్ని చరవాణిలో ఆశ్రయించి,తమ గోడు విన్నవించినా బాధిత మహిళ రమాదేవి,వారి కుటుంబ సభ్యులు.స్పందించిన శ్రీనివాస్, వారి బృందం బాధితురాలు గ్రామాన్ని, గృహాన్ని సందర్శించి, కూలంకుశంగా సమస్యను తెలుసుకుని చింతలపుడి స్థానిక పోలీస్ అధికారి సమక్షంలో,హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆంధ్రా టీమ్, స్థానిక పెద్దల సహకారంతో, ఈ రోజు ఓ ప్రముఖ ప్రయివేటు ఉత్తమ ఆసుపత్రి గుంటూరులో వైద్య పరీక్షలు చేపించడం జరిగింది.ఈ సహాయ సహకార కార్యక్రమ%శీ%లో ఆంధ్రప్రదేశ్ హెచ్ ఆర్ సి బృందం సభ్యులు శ్రీనివాస్ యన్ జి ఓ టీమ్,మేకతోటి శశి కిరణ్,నాని,ఏనుముల రుక్మిణి యాదవ్, సంగెపు రామకృష్ణ, నిర్మల,ఏ పి జ్ఞాన సుందరీ దేవీ,దాసు,ఆకునూరి మార్తమ్మ ,పూర్ణిమ,శ్యామ్,జ్యోతి,సుజాత,జీ, శ్యామ్ కుమార్,శిరీష,రాము, తదితరులు పాల్గొని దళిత మహిళకు బాసటగా నిలిశారు.దాన గుణం ఉన్న ఎవరైనా దాతలు పూర్తీ వివరాలకై మమ్ములను సంప్రదించగలరని 9640538336 శ్రీనివాస్ కోరారు.

## రోడ్డు మరమ్మత్తులు వెంటనే నిర్మాణం చేపట్టాలి.. అఖిలపక్ష ఆధ్వర్యంలో ధర్నా



ఎర్రుపాలెం మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి ఎరుపాలెం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని రహదారులు అధ్వానంగా ఉన్నాయని మండలంలోని పెద్ద గోపవరం నుండి భీమవరం వరకు రోడ్డు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణం కల్వర్టు నిర్మాణం అసంపూర్తిగా నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కాంట్రాక్టర్లకు సంబంధం లేనట్టుగా అధికారులకు ఏం పట్టనట్టుగా వ్యవహరిస్తూ కాంట్రాక్టర్లకు మద్దతుగా మాట్లాడుతూ అధికార దుర్వినియోగం చేస్తున్నారు అలాగే ఇటీవల ఇదే రోడ్డులో ఇప్పటివరకు నాలుగు ప్రాణాలు హరించాయి చనిపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని అనేకమంది గాయపడినారు గాయపడిన వారికి తగిన సహాయం చెల్లించాలని రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా హెచ్చరిక బోర్డులు పెట్టాలని భీమవరం అయ్యవారిగూడెం దారి మధ్యలో ఈరోజు సిపిఎం పార్టీ మరియు మిత్రపక్షాలైన కాంగ్రెస్ టిడిపి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలి..: సీఐటియు




ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 14 ప్రజాపాలన ప్రతినిధి :కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ చెప్పారు.కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించలని పిలుపునిస్తు ఈ నెల 17,18 తేదీలలో మంచాల మండలం లోసిఐటియు, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జీపు జాతను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ జాత 17వ తేదీ మధ్యాహ్నం దాత పెల్లి లో ప్రారంభమై చీదేడు, రంగాపూర్ బొడకొండ లోయపల్లి, చెన్నారెడ్డి గూడ, బండలేమూరు గ్రామాల్లో తిరిగి రాత్రి ఆరుట్లలో బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. 18 వ తేదీ తిప్పాయిగూడ, చిత్తాపూర్, తాళ్ల పెల్లి, గూడ, లింగంపల్లి మంచాల, అస్మత్పూర్, జాపాల, కాగజ్ ఘాట్, ఆగా పల్లి గ్రామాల్లో జాత ఉంటుందని తెలిపారు. ఈ జాత మిగతా మండలాలో తిరుగిన అనంతరం ఈనెల 21న ఇబ్రహీంపట్నంలో బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. రైతు వ్యవసాయ కార్మిక కార్మికుల చట్టాలను కాపాడాలని నిర్వహిస్తున్న జాతాలను జయప్రదం చేయాలని కోరారు, మండలంలోని కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, వ్యవసాయ కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా అనభేరి ప్రభాకర్ రావు 75వ వర్ధంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, మార్చి 14, ప్రజాపాలన: అనభేరి ప్రభాకర్ రావు 75 వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎల్లపి సంఘం తరపున అమర వీరుల స్థూపం దగ్గర జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు, నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ బి సి జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం సామ్రాజ్యం రజాకార్ల నుంచి తెలంగాణను విముక్తి చేయడమే జీవిత లక్ష్యంగా, తెలంగాణలో విప్లవ ఉద్యమానికి కొత్త ఒరవడిని అందించారని ప్రభాకర్ రావు ను కరీంనగర్ తెలంగాణ భగత్ సింగ్ అని పిలిచేవారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గెరిల్లా నాయకుడు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రభావవంతమైన విప్లవకారుల లో ఒకడిగా గుర్తింపబడి నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి 1948 మార్చి 14న జరిగిన దాడిలో మరణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి సి జాగృతి పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్, కోశాధికారి సల్ల విజయ్ కుమార్, బి సి సీనియర్ నాయకులు వైద్య రవి తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్ సంధ్యారాణి, కార్యదర్శి ఉమాకు ఘన సన్మానం..



తల్లాడ, మార్చి 14 (ప్రజాపాలన న్యూస్): డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ మేజర్ పంచాయితీ కార్యదర్శి ఉమా, తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ మాట్లాడుతూ ప్రకృతిలో ఆడ,మగ ఇద్దరూ సమానమేనని అయితే ఈ సమానత్వం కుటుంబం నుంచే ప్రారంభం కావాలని స్త్రీలందరూ గౌరవించబడాలని అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసాని మల్లికా, ఎస్ విజయ, ఎస్ సుజాత, ఎస్ కే చాంద్ పాషా, టీ వేలాద్రి, డి బాబు, అబ్దుల్ మాలిక్, పొన్నం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్' జోడో అభియాన్ యాత్ర జయప్రదం చేయండి



మధిర రూరల్ మార్చ14 ప్రజాపాలన ప్రతినిధి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అల్లినగరం గ్రామంలో పాదయాత్ర సాగిందికాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, కేసీఆర్ మోడీ వచ్చిన తరువాత జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ సాగిన 'హాత్ సే హాత్' జోడో అభియాన్ యాత్ర.. అల్లినగరం గ్రామంలోని ప్రతి గడపను తడుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని అలాగే బిఆర్ ఎస్, బీజేపీ పార్టీలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరిగి కరపత్రం పంచి పెట్టారుఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్లి మాట్లాడుతూ కేసీఆర్, మోడీ ప్రభుత్వాలు ఏర్పడిన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో పేద ప్రజలను వంచిస్తూ వారిని ఇంకా పేద వారిగా చేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కొంతమంది మెప్పు కోసం వారి అభివృద్ధి కోసం మాత్రమే ఈ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అని అన్నారుకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి పేద ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చింది అన్నారు.మోడీ తన కార్పొరేట్ మిత్రుల స్వలాభం కోసం లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ, దేశ ప్రజలను నడ్డి విడుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 450/- రూపాయలు ఉన్న సిలిండర్ ను 1200/- చేసి మళ్ళీ పేద ప్రజలు కట్టెల పొయ్యి కి పరిమితం అయ్యేలా చేశారు అని అలాగే క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన ఆ ఫలితాలు ప్రజలకు అందించకుండా పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి పేద ప్రజల నడ్డివిడుస్తున్నాడు మోడీ అన్నారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్

## మధిర రైల్వే స్టేషన్లో పలు రైళ్లు హాల్టింగ్ కొరకు డి ఆర్ ఎమ్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



మధిర రూరల్ మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధిమధిర రైల్వే స్టేషన్ లో ఉన్న పలు సమస్యలపై మరియు పలు రైళ్ల హాల్టింగ్ పై డిఆర్ఎమ్ కు వినతిపత్రం అందించిన బీఆర్ఎస్ నాయకులు.మధిర రైల్వే స్టేషన్ సందర్శనకు మంగళవారం నాడు మధిర వచ్చిన రైల్వే డిఆర్ఎమ్ ని కలిసి మధిర రైల్వే స్టేషన్లో కరోనా కన్నా ముందు హాల్టింగ్ ఉన్న రైళ్లు పద్మావతి, లింక్, సింహపురి, గౌతమి ఎక్స్ ప్రెస్ రైళ్లను మరియు ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం నవజీవన్ ఎక్స్ప్రెస్ ను హాల్టింగ్ ఇప్పించాలని అలానే స్టేషన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధిర పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ మండలం టౌన్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై వి అప్పారావు, కౌన్సిలర్ 19వ వార్డు ధీరావత్ మాధవి, 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి, కో ఆప్షన్ సభ్యురాలు కపిలివాయి భరణి, పార్టీ నాయకులు జెవిరెడ్డి, నాగబాబు, జగన్నాథ చారి, గద్దల రాజా, కొంగర రవికుమార్, అబ్దుల్ కురేశ్, మామిళ్ళపల్లి సతీష్, వేల్పుల శివ, సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, చలువాది కృష్ణమూర్తి, మిషన్ భగీరథ యూనియన్ నాయకులు జల్లేపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వార్షికోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నఅడిషనల్ కలెక్టర్ స్నేహలత



మధిర మార్చి 14 ప్రజ్యా పాలన ప్రతినిధిమున్సిపాలిటీ కార్యాలయం నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వార్షికోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మహిళలకు ఆటలు నిర్వహించడం జరిగినది ఇందులో గెలుపొందిన వారికి అడిషనల్ కలెక్టర్ మరియు మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత చేతుల మీదుగా బహుమతులును బహుకరించటం జరిగినది.అనంతరం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగినది. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని శృతి వనంని మరియు నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మరియు వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి 19 వార్డు కౌన్సిలర్ మాధవి ఏ ఈ నరేష్ రెడ్డి మేనేజర్ రవీందర్ ఆర్ ఐరాము మెప్మాటిఎంసి ఉపేంద్రమ్మ సుజాత, మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులతో అవగాహన కార్యక్రమం



మధిర రూరల్ మార్చి 14 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులతో సమావేశమైన అధికారులు.మండలంలో నిదానపురం, రొంపి మల్ల రైతులతో సమావేశం.గ్రీన్ ఫీల్డ్ హైవే క్రింద పోయిన భూములకు తక్కువ ధరను సూచిస్తున్న అధికారులు. అధికారులుసూచించిన రేటుకు మూడు రెట్లు అధికంగా డిమాండ్ చేస్తున్న రైతులు.తక్కువ భూములు కలిగిన రైతులు తమ భూములను గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇవ్వటానికి నిరాకరిస్తున్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే కింద భూములు పోయే రైతులకు నచ్చజెప్పి ఒప్పించే ప్రయత్నంలో అధికారులు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రైతులు వివిధ గ్రామాల సర్పంచులు రైతులు పాల్గొన్నారు .

### మొక్కజొన్న పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు



బోనకల్ ,మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని అళ్లపాడు, చిరునోముల గ్రామాలలోని మొక్కజొన్న పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్లపాటి. విజయనిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగిలో సాగర్ జలాలను వారబంధి విధానంలో పంపిణీ చేస్తున్నారు.కావున రైతులు పంటలకు అవసరం మేరకు నీటి తడులు ఇవ్వాలని పేర్కొన్నారు. మొక్కజొన్న పంటకు నీటి ఆవశ్యకతను అనుసరించి ముఖ్యంగా శాఖియోత్పత్తి దశ,పోట్టాకు దశ, కంకి దశలలో నీటి ఎద్దడికి గురి కాకుండా చూసుకోవాలి అన్నారు. అనంతరం చిరునోముల గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు..నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడితే పరుగులు, తెగుళ్లు ఉధృతి పెరుగుతుందనీ, కావున మోతాదుకు సరిపడా వాడుకోవాలనీ,అదే విధంగా నత్రజని ఎరువులను ద్రవ రూపంలో మొక్కలకు అందించినట్లయితే మొక్కలు సమర్ధవంతంగా వినియోగించుకుంటాయి అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబు , జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ, వ్యవసాయ అధికారి(సాంకేతిక) రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, మరీదు త్రివేణి , అళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ మెగా క్యాంపు





బోనకల్, మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో హైదరాబాద్ మంగళవారం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఉచితం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. మండల జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు లావణ్య దంపతుల ఆధ్వర్యంలో మోటమర్రి గ్రామంలో ఈ మెగా క్యాంప్ ని నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో వందలాదిమంది పాల్గొని ఈ మెగా క్యాంప్ సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిజిఎం చర్చ్ పాస్టర్ ఎర్నెస్ట్ పాల్, రాజేష్ , లావణ్య,, మోహన్, గ్రామ సర్పంచ్ కేతినేని ఇందు , చక్రి, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్, కమిషనర్ రామకృష్ణారావులతో కలిసి మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ప్రారంభించారు. డివిజన్లోని ప్రజలందరూ ఈ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్, కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెంటయ్య గౌడ్, జావిద్ ఖాన్, 2వ డివిజన్ అధ్యక్షులు పగడాల బాలరాజు, కార్యదర్శి పరకాల శ్రీనివాస్, ఎస్వి కాలనీ అధ్యక్షులు రాధాకృష్ణ రావు, కార్యదర్శి నరసింహ నరసింహ, కమలానగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి నరసింహ, శ్రీ సాయి నగర్ ఈస్ట్ అధ్యక్షులు ఉపేందర్, కార్యదర్శి నవీన్ రెడ్డి, కాకతీయ నగర్ కాలనీ కార్యదర్శి జాంగిర్, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, శంకరిచారి, కిరణ్ నాయక్ ఉపేందర్ ధరణి కాలనీ అధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీలో స్పెషల్ డ్రైవ్



మధిర మార్చి 14 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఎస్సీ కాలనీ లో పంపుబిల్లు,ఇంటి పన్ను పై అవగాహన కల్పిస్తూ ఇంటి పన్నులను కట్టించుకుంటున్న ఆర్.ఐ కే.రాము మరియు మున్సిపల్ సిబ్బంది.

## వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చూడాలి: కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడిపల్లి, మార్చి14 (ప్రజాపాలన ప్రతినిధి): వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచినీటి సమస్య రాకుండ్వా చూడాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి జలమండలి అధికారులకు సూచించారు. ఈ మేరకు డివిజన్లోని ఐఐసిటి కమ్యూనిటీ హాల్లో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో నీటి సమస్య గురించి జలమండలి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్ లోని మంచినీటి సమస్య గురించి కార్పొరేటర్ పద్మా రెడ్డి జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డికి వివరించి, రోజు విడిచి రోజు ప్రతి ఇంటికి నీరు మంచినీళ్లు వచ్చేటట్టు చూడాలని వినతి పత్రం అందజేశారు. జీఎం శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి రోజు విడిచి రోజు నీరు వచ్చేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నిర్మల, మేనేజర్ మమత, ఐఐసిటి కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ.పీ.రుద్ర దాస్,చీఫ్ అడ్వైజర్ బుచ్చిరెడ్డి ,జాయింట్ సెక్రెటరీ ముఖేష్ ,ట్రెజరర్ మూర్తి రాజు ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ వసంత్ కుమార్ రెడ్డి, కాలనీ వాసులు లక్ష్మారెడ్డి ,ఆచార్యులు, పద్మారావు ,సంజీవ రెడ్డి ,వర్క్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం,వాటర్ లైన్మెన్ మధు పాల్గొన్నారు.

# పాప్ సంచలనంతో నాటు సింగర్స్..



ఆస్కార్ అవార్డుల వేడుకలో నాటు నాటు సాంగ్ ఆస్కార్ అవార్డు సాధించడంతో దేశవ్యాప్తంగా సినీ అభిమానులు మాత్రమే కాదు దేశాన్ని ప్రేమించే వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమకు దక్కిన ఈ గౌరవం కేవలం తెలుగు సినీ పరిశ్రమకు దక్కిన గౌరవం మాత్రమే కాదని యావత్ భారతదేశానికి దక్కిన గౌరవం అని అందరూ భావిస్తున్నారు. ఇక ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఫైనల్ నామినేషన్స్ కి వెళ్ళింది. ఈ సాంగ్ తో పాటు మరో నాలుగు సాంగ్స్ పోటాపోటీగా రంగంలోకి దిగాయి. అయితే వీటిల్లో అన్నిటికంటే లిఫ్ట్ మీ అప్ అనే ఒక సాంగ్ బలమైన పోటీ ఇస్తున్నట్లు అమెరికన్ మీడియా అప్పట్లో నివేదించింది. హాలీవుడ్ పాప్ గాయని రిహన్నా ఈ సాంగ్ ని పాడారు. ఖచ్చితంగా రిహన్న పాటకే ఈ అవార్డు వస్తుందని ఆమె అభిమానులందరూ లెక్కలు వేసుకున్నారు. అయితే లిఫ్ట్ మీ ఆప్ సాంగ్ నీ దాటేసి మరీ ఆస్కార్ సాధించింది నాటు నాటు సాంగ్. ఈ నేపథ్యంలోనే రిహన్న సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్ కాలభైరవతో కలిసి ఫోటోలు దిగారు. వాటిని సోషల్ మీడియాలో షేర్ చేసిన కాలభైరవ ఆమెతో కలిసి ఫోటో దిగటం చూస్తే నాకు మాటలు రావడం లేదు ఒక ఆర్టిస్ట్ గా ఆమె నా ఇన్స్పిరేషన్ ఎప్పుడూ ఆమెలాగా పేరు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటా. ఆమెను కలిసినప్పుడు ఆమె పాటలు నాకు ఎంత ఇష్టమో ఎన్ని మిలియన్ల సార్లు విన్నాను చెప్పాలని అనుకున్నా కానీ మాటలు రాలేదు. కానీ ఈ మెమరీ మాత్రమే జీవితాంతం గుండెల్లో ఉండిపోతోంది అంటూ ఆయన పేర్కొన్నారు. ఇక రాహుల్ సిప్లిగంజ్ కాలభైరవతో పాటు ప్రేమ్ రక్షిత్ కూడా ఆ ఫోటోకి ఫోజులు ఇచ్చారు. ఇక రాహుల్ సిప్లిగంజ్ కూడా ఈ ఫోటోలు షేర్ చేస్తూ ఈ మెమరీని జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని కామెంట్ చేశాడు ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటు సాంగ్ కి గోల్డెన్ లో అవార్డు వచ్చినప్పుడు రిహన్నా మనవాళ్ళకి విషెస్ చెబుతూ చెప్పిన వీడియో వైరల్ అయింది.

## "శాకుంతలం" ను చూసిన సమంత రెస్పాన్స్ ఇదే!



సమంత ప్రధాన పాత్రలో డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన హిస్టారికల్ మూవీ శాకుంతలం. గుణ టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మిస్తున్న ఈ చిత్రం ను ఏప్రిల్ 14, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల చేయనున్నారు. ఈ చిత్రం ను స్టార్ హీరోయిన్ సమంత చూడటం జరిగింది. చూసిన ఈ చిత్రం పై ప్రశంసల వర్షం కురిపించారు. చివరికి సినిమా చూశాను, గుణ శేఖర్ గారు మీరు నా హృదయాన్ని కలిగి ఉన్నారు. చాలా అందమైన చిత్రం. మన గొప్ప ఇతిహాసాలలో ఒకటి జీవం పోసుకుంది. ఫ్యామిలీ ఆడియెన్స్ పవర్ ఫుల్ ఎమోషన్స్ తో సినిమాను ఆస్వాదిస్తారు, అందుకు నేను వేచి ఉండలేను అని అన్నారు. అంతేకాక పిల్లలు అందరూ కూడా ఈ మ్యూజికల్ వరల్డ్ ను ప్రేమించబోతున్నారు అని అన్నారు. ఈ అద్భుతమైన ప్రయాణానికి దిల్ రాజు గారికి, నీలిమ గుణ కి థాంక్స్. శాకుంతలం ఎప్పటికీ నాకు దగ్గరగా ఉంటుంది అని అన్నారు. సమంత చేసిన వ్యాఖ్యలు సినిమా పై ఆసక్తి ను పెంచేశాయి. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం లో దేవ్ మోహన్ కీలక పాత్రలో నటించారు.


## బలగం" సక్సెస్ పై ప్రియదర్శి కామెంట్స్



నటుడు, కమెడీయన్ అయిన వేణు దర్శకుడు గా మారి తెరకెక్కించిన విలేజ్ ఫ్యామిలీ డ్రామా బలగం. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోన్న ఈ చిత్రం లో ప్రియదర్శి, కావ్య కళ్యాణ్ రామ్ లు ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం సక్సెస్ పై ప్రియదర్శి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాక్సాఫీస్ వద్ద మంచి ప్రదర్శన కనబరిచి, హృదయాన్ని కదిలించే, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం అంటూ చెప్పుకొచ్చారు. ఇదే కమర్షియల్ చిత్రం కి ఆల్టర్నేటివ్ డెఫినిషన్ అని అన్నారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి లు నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

## పజిల్ డీకోడ్ చేయమంటున్న సాయిధరమ్ తేజ్

చివరిగా రిపబ్లిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకునే ప్రయత్నం చేసిన సాయి ధరమ్ తేజ్ చాలా గ్యాప్ తర్వాత విరూపాక్ష అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. సాయిధరమ్ తేజ్ హీరోగా సంయుక్త మీనన్ హీరోయిన్ గా తెరకెక్కుతున్న విరూపాక్ష సినిమాని కొత్త డైరెక్టర్ కార్తీక్ వర్మ తెరకెక్కిస్తున్నారు. కార్తీక్ వర్మ దర్శకత్వంలో ఈ సినిమా ఒక యాక్షన్ థ్రిల్లర్ గా తెరెక్కుతుంది. శ్రీ వెంకటేశ్వర చిత్ర ఎల్ఎల్పి సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ల మీద ఈ సినిమా సంయుక్తంగా నిర్మితమవుతోంది. ఈ సినిమా త్వరలోనే విడుదలకు రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో సినిమాకి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను సినిమా యూనిట్ శరవేగంగా జరుపుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్ సినిమా మీద ఆసక్తి పెంచగా ఇప్పుడు మరో ఆసక్తికరమైన అప్డేట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. విరూపాక్ష టీం వాస్తవానికి ఈ సినిమా ఏప్రిల్ 21 2023 వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. రిలీజ్ కి దగ్గర పడటం ఉండడంతో సినిమా యూనిట్ పెద్ద ఎత్తున ప్రమోషన్ జరుగుతోంది. తాజాగా ఒక పోస్టర్ ను సాయి ధరమ్ తేజ్ సినిమా యూనిట్ పోస్ట్ చేసింది. ఇందులో ఒక చక్రం కనిపిస్తూ ఉండగా సిద్ధార్థ నామ సంవత్సరే బృహస్పతి సింహరాశి స్థితనమాయే అంతిమ పుష్కరే అంటూ పోస్టర్ మీద కనిపిస్తోంది. ఈ అక్షరాల వెనుక ఉన్న అంకెలు... ఆ అంకలే కథకు ఆరంభం ఈ పజిల్ ని డి కోడ్ చేయడం మొదలుపెడదాం... అంటూ పేర్కొన్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ అప్డేట్ ని ఇలా తిథులు రూపంలో పేర్కొన్నారని చర్చ జరుగుతోంది. ఈ సినిమా పూర్తి అయిన తర్వాత సాయి ధరమ్ తేజ్ పవన్ కళ్యాణ్ తో పాటు ఒక సినిమా చేస్తున్నాడు తమిళంలో సూపర్ హిట్ గా నిలిచిన వినోదయ సిత్తం ఈ సినిమా తెలుగు రీమేక్ గా తెరకెక్కుతుంది. సముద్ర ఖని డైరెక్షన్ లో ఈ సినిమా రూపొందుతోంది.




## టాలీవుడ్ లో రిషబ్ శెట్టి పాన్ ఇండియా



కాంతారా సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా లెవల్ లో పాపులర్ అయిన నటుడు కమ్ దర్శకుడు రిషబ్ శెట్టి. కన్నడ ఇండస్ట్రీలో తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన కాంతారా మూవీ తరువాత అన్ని భాషలలో రిలీజ్ అయ్యి సూపర్ హిట్ అయ్యింది. దేశ వ్యాప్తంగా ఈ మూవీ ఏకంగా మూడు వందల కోట్ల వరకు కలెక్ట్ చేసింది. ఈ సినిమాతో ఒక్కసారిగా రిషబ్ శెట్టి టాలెంట్ పై అందరి దృష్టి పడిందని చెప్పాలి. ప్రస్తుతం ఈ టాలెంటెడ్ స్టార్ కాంతారా 2 మూవీని తెరకెక్కించే పనిలో ఉన్నాడు. మొదటి సినిమాకి ప్రీక్వెల్ గా ఈ మూవీ ఉంటుందని ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ సినిమా కోసం బాలీవుడ్ బ్యూటీ ఊర్వశీ రౌతేలాని ఎంపిక చేశారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రీప్రొడక్షన్ స్టేజ్ లో ఉంది. ఐదు భాషలలో ఈ సినిమాని ఒకేసారి తెరకెక్కించడానికి ప్రస్తుతం ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు టాలీవుడ్ లో ఇంటరెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతుంది. రిషబ్ శెట్టి టాలీవుడ్ లో ఓ యంగ్ హీరోతో పాన్ ఇండియా మూవీ ప్లాన్ చేస్తున్నాడట. తెలుగులో బడా నిర్మాత సంస్థ ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ కోసం రిషబ్ శెట్టికి అడ్వాన్స్ కూడా ఇచ్చి ఒప్పందం చేసుకుంది అని టాక్. ఇక కాంతారా 2 మూవీ కంప్లీట్ అయిన తర్వాత ఆ ప్రాజెక్ట్ ని రిషబ్ శెట్టి స్టార్ట్ చేస్తాడంట. టాలీవుడ్ స్టార్ హీరో ఇమేజ్ దిశగా అడుగులు వేస్తున్న యంగ్ స్టార్ తో ఈ మూవీ ఉంటుందని అని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తున్న మాట. దీనికి సంబందించిన వివరాలు త్వరలో ప్రకటించే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తుంది. అయితే ఇందులో వాస్తవం ఎంత అనేది మాత్రం తెలియదు. దీనికి కారణం గతంలో రిషబ్ శెట్టి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. తన మొదటి ప్రాధాన్యత ఎప్పటికి కూడా కన్నడ సినిమానే అని చెప్పారు. ఒక వేళ పాన్ ఇండియా మూవీస్ చేసిన కూడా కన్నడ నుంచే చేస్తానని క్లారిటీ ఇచ్చాడు. దీనిని బట్టి అతని హీరోల ఎంపికలో కూడా ఫస్ట్ ఛాయస్ కన్నడ స్టార్స్ ఉండే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తుంది.






## యాక్షన్ ఎపిసోడ్ ను ప్లాన్ చేస్తున్న కొరటాల



స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా షూటింగ్ పై లేటెస్ట్ అప్ డేట్ ఒకటి వైరల్ అవుతుంది. ఏప్రిల్ మొదటి వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని టాక్ నడుస్తోంది. మొదటి షెడ్యూల్ కోసం హైదరాబాద్ శివార్లలో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారు. ఓ యాక్షన్ ఎపిసోడ్ తో షూట్ స్టార్ట్ కానుంది. రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ కంపోజ్ చేస్తున్న ఈ యాక్షన్ ఎపిసోడ్ ను చేస్తారని తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ ను తీసుకున్నారు. రీసెంట్ గా ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ కూడా చాలా బాగుంది. అలాగే ఈ సినిమాలో ఎన్టీఆర్ లుక్ కూడా అదిరిపోతోందట. అందుకు తగ్గట్టుగానే తన పాత్ర కోసం తారక్ కూడా డిఫరెంట్ మేకోవర్ ట్రై చేస్తున్నాడు. మొత్తానికి ఈ సినిమా కోసం కొరటాల కూడా బాగా కసరత్తులు చేస్తున్నాడు. ఇప్పటికే ఎన్టీఆర్ – కొరటాల కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావడంతో ఈ సినిమా పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989